


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
గురువారం | 28 మార్చి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 153
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ తదియ సా.4.31, స్వాతి సా.4.33 వర్జ్యం రా.10.29 నుంచి 12.11 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.10 నుంచి 10.59 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.43 వరకు

## రాజమాతకు
# ప్రధాని మోడీ ఫోన్

- సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ పావులు
- బీజేపీ అభ్యర్థులతోనూ గెలుపు వ్యూహాలపై చర్చలు
- ఇక దేశ వ్యాప్తంగా అభ్యర్థులందరిని ఎలర్ట్ చేయాలని వ్యూహం
- అవినీతి పరుల చిట్టా ఆధారలతో విప్పాలని సూచనలు


7 లో

సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ పావులు కదువుతోంది. పశ్చిమ బెంగాల్ పై ప్రత్యేక దృాష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ క్రమంలోనే బీజేపీ అభ్యర్థులకు ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడుతున్నారు. తాజాగా కృాఎష్ణానగర్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అమృా ఎతా రాయ్ కు మోదీ ఫోన్ చేశారు. ఆమెతో ముచ్చటించారు. పశ్చిమ బెంగాల్ లో పేదల నుంచి దోచి అక్రమార్కులు కూడబెట్టిన ఆస్తులను దర్యాప్తు సంస్థలు అటాచ్ చేశాయన్నారు. ఈ ఆస్తులను పేదలకే తిరిగి దక్కేలా చేస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ ఓటర్లు మార్పు కోరుకుంటారని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ లో 42 లోక్ సభ స్థానాలున్నాయి. ఇక్కడ అధికార తృాఎణమూల్ కాంగ్రెస్ కు, బీజేపీకి మధ్య గట్టి పోటీ నెలకొంది.

## ఎన్నికల సమరానికి
# మేము సిద్ధం

- అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారు
- దుష్టచతుష్టయాన్ని ఓడించేందుకు మీ అర్జునుడు సిద్ధం
- ప్రతి రంగంలోనూ విప్లవానికి మారుపేరుగా మార్పులు తీసుకొచ్చాం
- నాపై బురద జల్లేందుకు నా చెల్లెమ్మల్ని తీసుకొచ్చారు
- మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజల మద్దతు లేని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ తన వాళ్లనే చంద్రబాబు తన మీద ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకా చిన్నాన్నను అన్యాయంగా అతిదారుణంగా చంపారు. ఆ హంతకులెవరో ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసు. చంపిన హంతకుడు బహిరంగంగా తిరుగుతున్నాడు. ఆ హంతకుడికి మద్దతు ఎవరిస్తున్నారో అంతా చూస్తున్నారు. ఆ చంపినోడు ఉండాల్సింది జైల్లో. కానీ, నేరుగా నెత్తిన పెట్టుకుని మద్దతు ఇస్తోంది చంద్రబాబు, చంద్రబాబుకి సంబంధించిన యెల్లో మీడియా. ఈ వ్యవహారంలో రాజకీయ లబ్ధి కోసం తపించిపోతున్న ఒకరిద్దరు నావాళ్లు భాగం అయ్యారు.


2 లో

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


5 లో

- 526 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 119 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- మూడున్నర శాతానికి పైగా పెరిగిన రిలయన్స్ షేరు విలువ

## బీసీలకు టికెట్లు దక్కేనా!


3 లో

- కాంగ్రెస్ తుది జాబితాపై కొనసాగుతున్న సస్పెన్స్
- ఢిల్లీలోనే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ,ఇరిగేషన్ శాఖ మంత్రి
- 8 స్థానాలపై సుదీర్ఘ కసరత్తు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# జగన్‌ని సాగనంపేందుకు సిద్ధం

- పన్నుల భారం లేని పరిపాలన అందిస్తా
- జగన్‌ను ఇంటికి పంపేందుకు తామూ సిద్ధం
- పుత్తూరు బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని



రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు. ఈయన తాను పేదవాడు అని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. యువత కోసం 20లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు.


2 లో

## కమిషన్‌పై సీఎం
# రేవంత్ కసరత్తు

- నిపుణులతో కొనసాగుతున్న సంప్రదింపులు
- జిల్లాల కుదింపు రాష్ట్రంలో తప్పదా
- రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేసీఆర్ కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని అభిప్రాయపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


3 లో

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా వ్యతిరేకించారు. కేసీఆర్ సర్కార్ పై పలు విమర్శలు సైతం చేశారు. అనూహ్యంగా అధికార పగ్గాలు చేజిక్కించుకున్న పరిస్థితుల్లో తాజాగా రేవంత్ రెడ్డి ఆ దిశగా మళ్లీ దృాష్టి సారించారు.

## అంతా ఇంతే!




జైల్లోకి వెళ్లగానే నాయకులకు ఆ'రోగ్యం' బయటకు వస్తోంది

## వైసీపీ తాయిలాలపై విచారణ జరపాలి

- ఎన్నికల కమిషన్‌కు వర్ల రామయ్య ఫిర్యాదు
- తాయిలాలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టాలని వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారు


2 లో

## సీఎం క్యాంప్ ఆఫీసుకు కంటైనర్.. ఎందుకొచ్చింది


2 లో

- ఏం తెచ్చిందంటూ లోకేశ్ ప్రశ్న
- కంటైనర్‌ను ఎందుకు తనిఖీ చేయలేదని నిలదీసిన లోకేశ్
- ఆంధ్రప్రదేశ్ పోలీసులు జవాబు చెప్పాలని డిమాండ్
- తన కాన్వాయ్‌ను రోజూ తనిఖీ చేస్తున్నారని గుర్తుచేసిన యువనేత

## హిందువులపై దాడి చేయడమే మైనారిటీ డిక్లరేషనా?



- మహిళలు, గర్భిణీలని చూడకుండా దాడి చేసినా స్పందించరా?
- దాడి చేసిన వాళ్లను వదిలి ఆత్మరక్షణ కోసం అడ్డుకున్న వాళ్లపై హత్యాయత్నం కేసు పెడతారా?
- చెంగిచర్ల నిషేధిత ప్రాంతమా?....బారికేడ్లు ఎందుకు పెట్టారు?
- స్టేట్ మెంట్ పేరుతో మహిళలను గుంజుకుపోయి కొడతారా?

వివరాలు-3లో

## అనుమతి ఉన్న హోర్డింగులను
# తొలగించవద్దు

- స్థానిక చట్టాలు,అనుమతుల మేరకు రాజకీయ ప్రకటనలు
- వీటికి అనుగుణంగానే రాష్ట్ర, జిల్లా స్థాయి పార్టీ కార్యాలయాల్లో హోర్డింగ్‌ల అనుమతి
- పార్టీల తాత్కాలిక కార్యాలయాల్లో 48 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్‌కు అనుమతి



2 లో



# వైసీపీ తరపున హ్యాట్రిక్ కొడతా.. నన్ను ఓడించడం చంద్రబాబు వల్ల కాదు

● గుడివాడ నుంచి ఐదో సారి గెలవబోతున్నానని కొడాలి నాని ధీమా ● తనను ఓడించేందుకు బయటి వ్యక్తులను తెస్తున్నారని విమర్శ ● తనపై పోటీ చేసి గెలవాలంటూ చంద్రబాబు, లోకేశ్‌లకు సవాల్

గుడివాడ నియోజకవర్గం నుంచి తాను ఐదోసారి గెలవబోతున్నానని వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు. తనను ఓడించేందుకు బయటి వ్యక్తులను తెస్తున్నారని విమర్శించారు. ఎంత మంది వచ్చినా వైసీపీ తరవున తాను హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని చెప్పారు. ఈ ఎన్నికల్లో అమెరికా నుంచి వచ్చిన వ్యక్తిని చంద్రబాబు తనపై పోటీకి పెట్టారని... వచ్చే ఎన్నికల్లో అంతరిక్షం నుంచి అభ్యర్థిని తెచ్చుకుంటారని ఎద్దేవా చేశారు. గుడివాడ టీడీపీ అడ్డా, గాడిద గుడ్డు అంటూ చంద్రబాబు సొల్లు కబుర్లు చెవుతున్నారని విమర్శించారు.

తనను ఓడించాలనుకుంటున్న చంద్రబాబు, లోకేశ్ లకు సవాల్ విసురుతున్నానని... దమ్ముంటే గుడివాడలో తనపై పోటీ చేసి గెలవాలని అన్నారు. చంద్రబాబు 420 అనే విషయం గుడివాడ, చంద్రగిరి, పామర్రు ప్రజలకు తెలుసని చెప్పారు. తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు తనను ఓడించలేరని అన్నారు. ఏపీలో మళ్లీ వచ్చేది వైసీపీనే అని.. గుడివాడలో మళ్లీ గెలిచేది తానే అని చెప్పారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని... తాము ప్రజల్లోకి వెళ్లి ఇదే విషయం చెవుతామని అన్నారు.

# జగన్‌ని సాగనంపేందుకు సిద్ధం

● పన్నుల భారం లేని పరిపాలన అందిస్తా ● జగన్‌ను ఇంటికి పంపేందుకు తామూ సిద్ధం ● పుత్తూరు బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



పుత్తూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు. ఈయన తాను పేదవాడు అని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. యువత కోసం 20లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా పుత్తూరులో నిర్వహించిన ప్రజాగళం ప్రచార సభలో ఆయన ప్రసంగించారు.

పేదల కష్టాలు తెలియని వ్యక్తి జగన్ : అధికారంలోకి వచ్చాక 60 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చదువుకున్న యువతకు ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? యువతకు ఉద్యోగాలు రావాలంటే ఎన్డీయేకు ఓటు వేయాలి. ఉన్నది లేనట్టు..లేనిది ఉన్నట్టు చెప్పే వ్యక్తి జగన్. ఆయనో అబద్ధాల కోరు. బోగస్ సర్వేలు చేయిస్తారు. రాజకీయాలకు పనికిరాడు. పేదల మనిషి ఎవరో, పెత్తందారు ఎవరో ప్రజలు తెలుసుకోవాలి. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు తీసుకొస్తాం. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే పొత్తు పెట్టుకున్నాం. కేంద్రంలో మళ్లీ బీజేపీనే అధికారంలోకి వస్తుంది. ఐదేళ్ల ప్రజల ఆవేదన. వచ్చే ఎన్నికల్లో అగ్నిగా మారాలని పిలువునిచ్చారు. మేం ఉన్నప్పుడు ఐదేళ్లపాటు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. పేదల కష్టాలు ఏమాత్రం తెలియని వ్యక్తి జగన్. రూ.60ల మద్యాన్ని రూ.200లకు అమ్ముతున్నారు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరిగిందా..తగ్గిందా? పేదలను నిరుపేదలుగా మార్చిన పెత్తందారు జగన్. పేదల జీవితాల్లో వెలుగులు చూపించే బాధ్యత నాది. మహిళలను వేధించిన వారు బాగుపడినట్టు ఎక్కడా లేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆడబిడ్డ నిధి ఇస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏటా రూ.20వేలు ఇస్తాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తాం. మేం వచ్చాక ఐదేళ్ల పాటు కరెంటు ఛార్జీలు పెరగవు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తెస్తాం. నగరిలో ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత నాదని ప్రకటించారు.

ముసుగు వీరుడు మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడు : ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని



వ ం ండి ప డ్డా ర ం. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని మార్చే తేదీ మే 13. జగన్ అహంకారం కూలిపోయి, తాడేపల్లి ప్యాలెస్ ను బద్దలు కొట్టేది ఆ రోజే. సొంత తోబుట్టువునే అవమానించిన రాక్షసుడు జగన్. మహిళను బాధపెట్టిన ఎవరూ బాగుపడలేదని జగన్‌పై చంద్రబాబు ధ్వజమెత్తారు. పన్నుల భారం లేని పరిపాలన అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ ప్రజల్ని గొర్రెలను కొన్నట్టుగా కొని ఇష్టానుసారం చేశారని, ముసుగు వీరుడు మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని పంచ్‌లు వేశారు. అన్నా క్యాంటీన్ రద్దు చేసినవాడు పెత్తందారా? పేదవాడా? అని టీడీపీ అధినేత ప్రశ్నించారు. విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసిన పెత్తందారు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను రద్దు చేసిన పెత్తందారుడు జగన్. దళితుడిని చంపి ఇంటికి పంపిన వారితో కులికే పెత్తందారుడు జగన్. విద్యుత్ చార్జీలను 9 సార్లు పెంచిన పెత్తందారుడు జగన్. ప్రజల్ని మెప్పించండి తప్ప మిడిసి పడొద్దని వైసీపీని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. నేరస్తులు, కరుడుగట్టిన వాళ్లు ఆ బ్యాచ్ వాళ్లతో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల రోజు వరకు పోరాడాలని టీడీపీ శ్రేణులు, ఓటర్లకు చంద్రబాబు పిలువునిచ్చారు.

ఇంటికి పంపేందుకు మేమూ సిద్ధమే : వైసీపీ పాలనలో రాయలసీమను రాళ్లసీమగా మార్చారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత ఆ పార్టీ నేతలకు లేదన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో నిర్వహించిన ప్రజాగళం ప్రచారయాత్రలో ఆయన మాట్లాడారు. సీమలో జగన్ ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేదన్నారు. టీడీపీ హయాంలో పలు ప్రాజెక్టులు 90 శాతం పూర్తయితే మిగిలిన 10 శాతం కూడా కంప్లీట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమకు కృష్ణా జలాలు అందించిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రారంభించామని వివరించారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు తామూ సిద్ధమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

సాక్షికి రూ.వేల కోట్ల ప్రకటనలు : టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చామని, దీంతో కరవు సీమలో నీటిపారుదల రంగంలో మార్పులు వచ్చాయని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాం. ఐదేళ్లలో రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమ లోనే రూ. 12వేల కోట్లు ఖర్చు పెట్టాం. హంద్రీనీవాపై రూ.4,200 కోట్లు ఖర్చు చేయడంతో పనులు పరుగులు పెట్టాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 25 ప్రాజెక్టులను రద్దు చేసిన నీచ చరిత్ర వైసీపీ ప్రభుత్వానిది. రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులకు కేవలం రూ.2,165 కోట్లే కేటాయించారు. అవినీతిలో పుట్టిన సాక్షి పత్రికకు మాత్రం ప్రకటనల రూపంలో రూ.వేల కోట్లు ఇస్తున్నారని, ఎక్కడ భూములు కనిపించినా వైసీపీ నేతలు వదల్లేదని చంద్రబాబు ఆరోపించారు.

# అనుమతి పొందిన హోర్డింగులను తొలగించవద్దు

● స్థానిక చట్టాలు,అనుమతుల మేరకు రాజకీయ ప్రకటనలు ● వీటికి అనుగుణంగానే రాష్ట్ర, జిల్లా స్థాయి పార్టీ కార్యాలయాల్లో హెూర్డింగ్‌ల అనుమతి ● పార్టీల తాత్కాలిక కార్యాలయాల్లో 48 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్‌కు అనుమతి ● ఇంటింటి ప్రచారానికి అనుమతులు జారీచేసే అంశంపై త్వరలో సరైన నిర్ణయం ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా




గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రాతిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్థానిక చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనల హోర్డింగులను తొలగించకుండా కొనసాగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగవూడి సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల నిర్వహణకు ముందస్తు చేస్తున్న ఏర్పాట్లను, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సచివాలయంలో సమావేశం నిర్వహించిన సందర్భంగా పార్టీల శాశ్వత కార్యాలయాల్లో హోర్డింగులను తొలగించడంతో పాటు పలు సమస్యలను తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఎప్పటి నుండో శాశ్వత ప్రాతిపదిక ఉన్న పార్టీ కార్యాలయాల్లో అనుమతి పొంది ఉన్న హోర్డింగులను తొలగించకుండా కొనసాగించాలన్నారు. ఆ హోర్డింగుల నిర్మాణాలు బలహీనంగా ఉంటే భద్రత దృష్ట్యా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాల్లో 48 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్ ను అనుమతించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తప్పని సరని, అయితే ఇందుకు 48 గంటల ముందుగా సువిధా పోర్టల్లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కానీ కొన్ని అత్యవసర పరిస్థితిల్లో రాజకీయ పార్టీలు 48 గంటల ముందు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్ లైన్ ద్వారా కూడా అత్యవసర ధరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటినీ ఎన్కోర్ పోర్టల్లో నమోదు చేసి సకాలంలో తగిన అనుమతులను జారీచేయాలని సూచించారు. ముందుగా అనుమతి పొందిన తదుపరే ఇంటింటి ప్రచారానికి వెళ్లాలనే నిబంధన అమలు దుస్సాధ్యమని, ఈ నిబంధనను పున: సమీక్షించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ముక్త కంఠంతో కోరారన్నారు. ఈ నిబంధన అమలు విషయంలో పలు రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించడంతో పాటు, భారత ఎన్నికల సంఘం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ అంశంపై త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబందించి భారత ఎన్నిక సంఘం మార్గదర్శకాలతో పాటు ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, స్థానిక సంస్థల చట్టం, జి.హెచ్.ఎం.సి. చట్టాలను పరిగణలోకి తీసుకుంటూ అనుమతులను మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన వాణిజ్య స్థలాలతో పాటు కార్యాలయాల్లో కూడా ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించ వద్దన్నారు. ప్రస్తుతం జాతీయ, ప్రధాన రహదారుల ప్రక్కనున్న హోర్డింగులను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిపదికన కేటాయిచాలని, నూతన హోర్డింగులకు అనుమతులను ఏమాత్రం ఇవ్వద్దన్నారు. ప్రైవేటు భవనాలపై వాల్ పెయింట్స్ కు ఎటు వంటి అనుమతిలేదని, ఇప్పటికే ఉన్నవాటిని వెంటనే చెరిపించేయాలన్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రైవేటు భవనాలపై ఇప్పటికే ఉన్న హోర్డింగులు, కటౌట్ల భద్రతను, నిర్మాణ స్థిరత్వాన్ని ఒక సారి పరిశీలించాలని, స్ట్రక్చర్ లో ఏమాత్రం దృఢత్వం లేకపోయినా ప్రకటనలకు అనుమతించ వద్దన్నారు. ముందస్తు అనుమతితో ప్రైవేటు ప్రాంగణాల్లో సులువుగా తరలించగలిగే ఒక జండాను, చిన్న బ్యానర్ ను ఏర్పాటు చేసుకొనేందుకు అనుమతించాలని సూచించారు. అదే విధంగా సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టాన్ని పటిష్టంగా అమలుపరచడం తదితర అంశాలపై కూడా ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవో లు పి.కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు , డిప్యూటీ సీఈవో లు కె. విశ్వేశ్వరరావు, ఎస్.మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన రీతిలో విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోండి

● మంచినీటి సరఫరా పథకాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడండి ● కాల్ సెంటర్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చర్యలు తీసుకోండి ● విద్యుత్ పంపిణీ సంస్థలవారీ లోడ్ మానిటరింగ్ సెల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



వెలగవూడి సచివాలయం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వేసవి, విద్యార్థులకు పరీక్షల సమయం దృష్ట్యా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగవూడి సచివాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితులపై ఇంధన శాఖ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో వేసవి విద్యుత్ సరఫరా పరిస్థితులను అధికారులను అడిగి తెల్సుకున్నారు. ప్రస్తుత వేసవి, విద్యార్థులకు పరీక్షల సమయం దృష్ట్యా రాష్ట్రంలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా గృహ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరా పథకాలకు ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులపై నిర్దిష్ట కాల వ్యవధి లోవు సకాలంలో చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని సిఎస్ జవహర్ రెడ్డి ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థల వారీగా లోడ్ మానిటరింగ్ సెల్ (ఎల్ఎంసి)ల ద్వారా విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం మానిటర్ చేయడం ద్వారా మెరుగైన రీతిలో విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి వరకూ విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.విద్యుత్ సరఫరాకు సంబంధించి మీడియాలో వచ్చే నెగెటివ్ కథనాలపై మూడు విద్యుత్ పంపిణీ సంస్థల వారీగా తీసుకుంటున్నచర్యలపై నివేదిక సమర్పించాలని సిఎస్ జవహర్ రెడ్డి స్పెషల్ సిఎస్ విజయానంద్ ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేక ఇతర ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నెంబరు 1912ను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కస్టమర్ కేర్ సెంటర్లకు వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సంబంధిత ప్రమాదాల నివారణకు ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు పంపిణీ సంస్థల వారీగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. అనంతరం వివిధ విద్యుత్ పంపిణీ సంస్థల వారీగా విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏవిధంగా మానిటర్ చేస్తుందీ,ఫిర్యాదులపై ఎంత సమయంలో స్పందించి చర్యలు తీసుకుంటుందీ తదితర అంశాలపై సిఎస్ సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితులను సిఎస్ కు వివరిస్తూ విద్యుత్ పంపిణీ సంస్థల వారీగా, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ల ద్వారా 33 కెవి,133 కెవి,220 కెవి విద్యుత్ స్టేషన్ల ద్వారా జరిగే విద్యుత్ సరఫరా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని తెలిపారు.

# సీఎం క్యాంపు కార్యాలయంలోకి వెళ్లిన కంటైనర్‌లో ఏం లోడ్ చేసి పంపారో ఇప్పుడు చెబుతున్నా

తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలోకి ఓ కంటైనర్ ప్రవేశించడం రాజకీయ దుమారం రేవుతోంది. దీనిపై విపక్షాలు సందేహాలు వ్యక్తం చేస్తుండగా, ఆ కంటైనర్ వాహనం సీఎం జగన్ బస్సు యాత్రలో వంట చేసే పాంట్రీ వాహనం అని వైసీపీ వివరణ ఇచ్చింది. ఈ అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అది వంట పాత్రల వాహనం అంటూ కవర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాడేపల్లి కొంపలోకి నిన్న ఓ పెద్ద కంటైనర్ వెళ్లింది. ఈ కంటైనర్ దేనికి వెళ్లింది? అక్కడ్నించి ఏం లోడ్ చేసుకుని బయటికి వచ్చింది? అంటూ దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. ఇందాక వైసీపీ బులుగు మీడియా దీన్ని కవర్ చేయడం ప్రారంభించింది. ఆ కంటైనర్ ను వంట పాత్రలు తరలించడానికి తీసుకువచ్చారంట. సీఎం జగన్ బస్సు యాత్రలో ఆ కంటైనర్ ను మొబైల్ కిచెన్ లా ఉపయోగిస్తారంట. కానీ ఆ కంటైనర్ ఏంటో, అందులో ఏం తరలిస్తున్నారో నేనిప్పుడు అసలు వాస్తవం వెల్లడిస్తున్నా. నిన్ననే రేణిగుంట వద్ద పెద్ద డంప్ బయటపడింది. 53 రకాల వస్తువులతో పెద్ద డంప్ అది. రేవు ఎన్నికల్లో పంచడానికి చీరలంట, చేతివాచీలంట, కుక్కర్లంట, స్టవ్ లంట, మిక్సీలంట... ఓ గోడౌన్ లో మొత్తం పోగేసిపెట్టారు. ఇది బయటపడిన తర్వాత లోకేశ్ ఓ మాటన్నారు. ఇదే కాదండీ, కరెన్సీ కట్టల డంప్ లు కూడా ఉన్నాయి... వాటిపై కూడా ఓ కన్నేయండి అని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఇక, నిన్న సీఎం క్యాంపు ఆఫీసులోకి వచ్చిన కంటైనర్ విషయానికొస్తే, అది కరెన్సీ కట్టలు తరలిస్తోంది. ఈ వాహనం నెంబరు ఏపీ16జెడ్ 0363 పరిశీలిస్తే ఏపీఎస్ఆర్టీసీకి చెందిన వాహనం అని స్పష్టమవుతోంది. ఆర్టీసీకి చెందిన వాహనంపై పోలీస్ స్టిక్కర్ అంటించారు. నోట్ల కట్టలు తరలిస్తున్నారు కాబట్టి ఎవరూ ఆపకూడదు కదా... అందుకే పోలీస్ స్టిక్కర్ వేశారు. ఈ కంటైనర్ లో అట్టపెట్టెల నిండా నోట్ల కట్టలు ఫుల్ గా నింపి, దాన్ని బయటికి పంపించారు.

ఇవాళ మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో విజయవాడ ఆర్టీసీ పరిపాలన భవనం ముందు అది కనిపించింది. ఆ బండిలో నుంచి కరెన్సీ కట్టలతో కూడిన అట్టపెట్టెలను దించారు. వాటిని ఎక్కడికి తీసుకెళ్లారో కూడా చెబుతాను. ఆ భవనంలో ఉన్న డిపో క్లర్క్ (క్యాష్ క్లర్క్) గదిలోకి తీసుకెళ్లి అక్కడ లెక్కబెడుతున్నారు. ఇప్పటికీ అక్కడ నోట్లు లెక్కింపు జరుగుతోంది. నేను చాలెంజ్ చేస్తున్నా... ఇవాళ మీడియా ప్రతినిధులు ఎవరైనా విజయవాడ బస్ స్టేషన్ కు వెళ్లి పరిపాలన భవనం సీసీ టీవీ ఫుటేజి చూపించమనండి. ఈ కంటైనర్ వాహనం అక్కడికి వచ్చిందా? లేదా? నోట్ల కట్టలతో కూడిన అట్టపెట్టెలు దిగాయా? లేదా? అనేది బయటపడుతుంది.కౌంటింగ్ మెషీన్ల సాయంతో నోట్లు లెక్కిస్తున్నారు. అక్కడ్నించి రాష్ట్రమంతా ఈ కరెన్సీ కట్టలు తరలించే ప్రయత్నం జరుగుతోంది. మొన్నటి వరకు ప్రఖ్యాతిగాంచిన ఎర్రచందనం స్మగ్లర్ విజయానందరెడ్డి ఇప్పుడు ఆర్టీసీకి వైస్ ఛైర్మన్. చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి కూడా ఆయనే. కాబట్టి ఆయన జగన్ కు ఐడియా ఇచ్చుంటాడు. అన్నా... ఆర్టీసీ బస్సుల్లో భలే స్మగ్లింగ్ చేయొచ్చన్నా... నోట్ల కట్టలు తరలించవచ్చన్నా అని సలహా ఇచ్చి ఉంటాడు. చెక్ పోస్టుల వద్ద ప్రైవేటు వాహనాలు ఆపి చెక్ చేస్తారు కానీ, ఆర్టీసీ వాహనాలను ఆపి,



మొత్తం పైనుంచి కింది దాకా ఎవరూ చెక్ చేయరు కదా. అసలు, నోట్ల కట్టలతో కూడిన అట్టపెట్టెలు ఆర్టీసీ పరిపాలన భవనానికి రావాల్సిన అవసరం ఏంటి? అక్కడ్నించి వాటిని ఎక్కడెక్కడికి పంపిస్తున్నారు?

## ఏపీ బీజేపీ అభ్యర్థులు వీరే

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను బీజేపీ విడుదల చేసింది. టీడీపీ , జనసేనతో పొత్తులో భాగంగా ఆ పార్టీకి 6 లోక్‌సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే బీజేపీ ఐదో జాబితాలో ఆరుగురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించారు. తాజాగా పది అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు.అసెంబ్లీ అభ్యర్థులు : అనపర్తి- శివరామకృష్ణరాజు, ఎచ్చర్ల - ఎన్. ఈశ్వరరావు, విశాఖ నార్త్ - పి. విష్ణు కుమార్ రాజు, ధర్మవరం - వై.సత్యకుమార్, విజయవాడ వెస్ట్ - సుజనా చౌదరి, కైకలూరు - కామినేని శ్రీనివాసరావు, ఆదోని - పీవీ పార్థసారధి, అరకు వ్యాలీ - పాంగి రాజారావు, జమ్మలమడుగు - ఆదినారాయణరెడ్డి, బద్వేలు - బొజ్జా రోషన్న లోక్‌సభ అభ్యర్థులు వీరే : అరకు : కొత్తపల్లి గీత, అనకాపల్లి: సీఎం రమేష్, రాజమహేంద్రవరం : పురందేశ్వరి, నర్సాపురం : భూపతిరాజు శ్రీనివాస వర్మ, తిరుపతి (ఎస్సీ) : వరప్రసాదరావు, రాజంపేట : కిరణ్ కుమార్ రెడ్డి

## ఏపీలో పింఛన్ల పంపిణీ కోసం వాలంటీర్లకు కీలక ఆదేశాలు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏప్రిల్, మే నెల పింఛన్ల పంపిణీకి వాలంటీర్లు ఆథరైజేషన్ పత్రాలు తీసుకోవాలని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) సర్క్యులర్ జారీ చేసింది. ఎన్నికల కోడ్ దృష్ట్యా బ్యాంకుల నుంచి నగదు తీసుకెళ్లే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల వద్ద ఆథరైజేషన్ పత్రం తప్పనిసరి అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శి, సంక్షేమ కార్యదర్శులకు ఆథరైజేషన్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. పింఛను పంపిణీ సమయంలో వాలంటీర్లు ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని పేర్కొన్నారు. పంపిణీ చేసినట్టుగా ఫొటోలు, వీడియోలు తీయవద్దని సెర్ప్ తేల్చి చెప్పింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్టు తేలితే చర్యలు తీవ్రంగా ఉంటాయని సెర్ప్ సీఈవో కార్యాలయం స్పష్టం చేసింది.

## హెల్మెట్ ధరించండి..నిండు నూరేళ్లు జీవించండి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని, తద్వారా నిండు నూరేళ్లు జీవించాలని విజయవాడ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి బి జనార్ధనరావు హితవు పలికారు. బుధవారం గొల్లపూడి వై జంక్షన్ వద్ద ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహన చోదకులను నిలువరించారు. వారందరికీ జరిమానా లు, కేసులు నమోదు చేయకుండా కేవలం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ లేకుంటే ప్రయాణిస్తున్న ఎంతో మంది రోడ్డు ప్రమాదంలో నిండు జీవితాల్ని పణంగా పెడుతున్నారని, అకాల మృత్యువాత పడుతున్న వారి కుటుంబం ఏ ఆధారం లేకుండా ఎన్నో కష్టాలు పడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని జనార్ధనరావు వివరించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదంలో చాలా మంది అకాల మృత్యువాత పడుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా చేజేతులారా మృత్యువుని ఆహ్వానించడం వద్దని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవానీపురం సెక్టార్ సి ఐ బి వెంకటేశ్వరరావు ( బి వి రావు) ఆర్ ఎస్ ఐ శివరామకృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సలహాదారు పదవి నుంచి చంద్రశేఖరరెడ్డిని తొలగించండి

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్ ప్రభుత్వంలో సలహాదారుగా వ్యవహరిస్తున్న చంద్రశేఖర్ రెడ్డిని వెంటనే ఆ పదవిలో నుంచి తొలగించాలని రాష్ట్ర ఎన్నికల సీఈవో ముఖేష్ కుమార్ మీనాకు ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఎన్నికల వేళ చంద్రశేఖర్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసింది. ఆయన్ని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలంటూ సీఈవో మీనాను కలిసి విజ్ఞప్తి చేసింది. అనంతరం ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం చూడాల్సిన సలహాదారు చంద్రశేఖర్ రెడ్డి రాజకీయ పరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను విమర్శిస్తూ.. వైసీపీకి ఓట్లు వేయాలంటూ ఉద్యోగులు, వాలంటీర్లను ఆయన ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. చంద్రశేఖరరెడ్డి హయాంలో ఉద్యోగుల సంక్షేమం ఏ మాత్రం జరగలేదని ఆయన స్పష్టం చేసింది. ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ రావడం, క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పోవడం, డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలు వంటి సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటి వేటిని ఆయన అసలు పట్టించుకోలేదని మండిపడ్డారు. అయితే ఆయన తన జీతభత్యాల కోసం, టీఏ, డీఏల కోసం తన హోదాను చూపించుకోవడం కోసం ప్రభుత్వ సలహాదారుడిగా ఉంటున్నారని తెలిపారు. ఇక పెన్షనర్స్ కోసం, ఉద్యోగుల కోసం ఆయన ఏ మాత్రం పని చేయలేదని చెప్పారు. చంద్రశేఖరరెడ్డి ఉద్యోగ సంఘం నేతగా, మాజీ ఉద్యోగిగా ఉద్యోగులను ప్రలోభపెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన కార్యాలయాన్ని దుర్వినియోగం చేసి రాజకీయ పరమైన వ్యాఖ్యలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ నిబంధనలను అనుసరించి వెంటనే ఆ పదవి నుంచి చంద్రశేఖరరెడ్డిని తప్పించాలని ఎన్నికల సంఘం సీఈవోని కోరినట్లు చెప్పారు. ఈ విషయంలో గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలుగ చేసుకొని చంద్రశేఖర్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.



## ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :పూర్తి వర్క్ లోడ్ తో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి న్యాయం చేస్తామని సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అయిన కుప్లా, హనుమకొండ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారును కలుసుకోవడం జరిగింది. డిమాండ్లపై చర్చించారు .ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. సందర్భాన్ని బట్టి ,వీలు చూసుకుని ముఖ్యమంత్రితో కచ్చితంగా మాట్లాడి న్యాయం చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు. కాగా వారానికి 16 పిరియడ్లు వివిధ శాఖలలో, కాలేజీలలో నిర్వహిస్తున్నామని సంఘం సభ్యులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. కాకతీయ యూనివర్సిటీ నియంత్రణలో తాము ఉన్నామని తెలిపారు .2014 కన్నా ముందు తాము అపాయింట్ అయ్యామని అన్నారు. డిపార్ట్మెంటల్ కమిటీల అప్రూవల్ తోనే ఎంపిక ప్రక్రియ జరిగిన విషయాన్ని కూడా వారు గుర్తు చేశారు. దీనికి సంబంధించి ఎలిజిబిలిటీ క్రైటీరియా మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను యూనివర్సిటీ నిబంధనల మేరకు పాటించిన విషయాన్ని కూడా గుర్తు చేయడం జరిగింది. ముఖ్యంగా పార్ట్ టైం లెక్చరర్లను కాంట్రాక్టు లెక్చరర్ లుగా లేదా అకడమిక్ కన్సల్టెంట్ లుగా మార్చాలని, కన్వర్ట్ చేయాలని వారు కోరారు. ఫలితంగా ప్రభుత్వం పై , యూనివర్సిటీ పై ఎలాంటి అదనపు ఆర్థిక భారం కూడా పడదని అన్నారు. రెవెన్యూ మంత్రి సిఫారసు ఇదిలా ఉండగా రాష్ట్ర రెవెన్యూ, సమాచార ,గృహ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా దీనికి సంబంధించి ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రత్యేకంగా లేఖ రాశారు .వారి మెమోరాండంను ప్రాతిపదికగా లెక్చరర్లను కాంట్రాక్టు లెక్చరర్లుగా లేదా అకాడమిక్ కన్సల్టెంట్ లుగా కన్వర్ట్ చేసే విషయంలో పరిశీలించాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

# కమిషన్‌పై ముఖ్యమంత్రి కసరత్తు



● నిపుణులతో కొనసాగుతున్న సంప్రదింపులు ● జిల్లాల కుదింపు రాష్ట్రంలో తప్పదా ● రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేసీఆర్ కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని అభిప్రాయపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా వ్యతిరేకించారు. కేసీఆర్ సర్కార్ పై పలు విమర్శలు సైతం చేశారు. అనూహ్యంగా అధికార పగ్గాలు చేజిక్కించుకున్న పరిస్థితుల్లో తాజాగా రేవంత్ రెడ్డి ఆ దిశగా మళ్లీ దృష్టి సారించారు. అప్పట్లో జిల్లాల ఏర్పాటు శాస్త్రీయంగా జరగలేదని టిపిసిసి అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి అభిప్రాయపడడం జరిగింది .ఇప్పుడు నేరుగా సీఎం గా రేవంత్ రెడ్డి ఉండడంతో ఆ దిశగా ఫోకస్ పెట్టడం ప్రాధాన్యతను సహకరించుకుంది.

తెలంగాణలో జిల్లాలను కుదించాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే బలంగా భావిస్తోంది. ప్రస్తుతం కొన్ని జిల్లాలో తక్కువ జనాభా ఉందని, అంతేకాకుండా ఇతర పలు కారణాలు కూడా ఉన్నాయని, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కొన్ని జిల్లాలను అడ్డదిడ్డంగా ఏర్పాటు చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అందుకే జిల్లాలను తగ్గించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యోచిస్తోందని తెలుస్తోంది.

తెలంగాణలో పాలన, అభివృద్ధిని మెరుగుపరిచేందుకు జిల్లాల పునర్విభజన చేయాలని ఇప్పటికే విధానపరమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, వాటిలో ఏడు జిల్లాలు ఆరు లక్షల లోపు జనాభాను కలిగి ఉన్నాయి. దీంతో సమర్థవంతమైన పాలనపై అందించలేకపోతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.దీంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా ఏర్పాటులో లోపాలను సరిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సమగ్ర పునాది లేకుండా ఏర్పాటు చేసిన ప్రస్తుత జిల్లా సరిహద్దులను మరింత సమన్వయం, వనరుల కేటాయింపు కోసం పునఃసమీక్షించాలని భావిస్తున్నట్టుఅధికార వర్గాల కథన.2016 నుంచి 2019 వరకు గత ప్రభుత్వం పరిపాలనా అవసరాల కోసం పది జిల్లాలకు 23 కొత్త జిల్లాలను చేర్చింది. అయితే ఈ విస్తరణ అశాస్త్రీయమని రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల పునర్విభజన ప్రక్రియను సమీక్షించేందుకు జ్యుడీషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన యోచిస్తున్నారు. పాలనను క్రమబద్ధీకరించేందుకు జిల్లాల సంఖ్యను ప్రస్తుతమున్న 33 నుంచి 25 లేదా 26కు కుదించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.అయితే ప్రభుత్వ ఈ నిర్ణయం రాజకీయ చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. ఎందుకంటే జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పలు జిల్లాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. ములుగు, జయశంకర్-భూపాలపల్లి, సిరిసిల్ల వంటి జిల్లాల్లో ఆరు లక్షల లోపు జనాభా ఉంది. వనరులను సద్వినియోగం చేసుకోవడానికి, పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కొన్ని జిల్లాలను విలీనం చేసే అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాల పునర్విభజన పకడ్బందీగా జరిగేలా చూడాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# ప్రభుత్వం చేతకానితనమే కారణం

● రైతు పక్షాన పెద్దపల్లిలో 36 గంటల నిరసన దీక్ష

● మాజీ మంత్రి, పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనంతో రైతాంగానికి సాగునీరు అందించలేక పోతున్నారని మాజీ మంత్రి, పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. ముందుగా నియోజక వర్గంలోని పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్న పేట శివారులో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ..సాగునీరు అందక ఏసంగి పంటలు ఎండిపోయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు నష్టపోయిన పంటలకు రైతులకు ఎకరాకు రూ.25 వేల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసగించిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. రైతులు ఎండిపోయిన పంటలను తగలపెట్టుకుంటున్నారని మరికొంత మంది రైతులు సచ్చిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి మోసగిచ్చిందన్నారు. కవులు చేసిన రైతులు కనీసం కౌలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి, సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తోందన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ.15 వేల సాయం, రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన లో రైతులు సుఖశాంతులతో ఉన్నారని ఏ ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదని పంట విస్తీర్ణం కూడా జరిగిందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్నామని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 30 ఉదయం 8 గంటల నుంచి 31 సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. రైతు నిరసన దీక్ష లో జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పెద్దపల్లి కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, శ్రీధర్, మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, మేకల కుమార్, సలెంద్ర రాములు, కిట్టు, ధర్మపురి, ఉప్పు రాజ్ కుమార్, పుదరి చంద్రశేఖర్, శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జల రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడి చేయడమే మైనారిటీ డిక్లరేషనా?



● మహిళలు, గర్భిణీలని చూడకుండా దాడి చేసినా స్పందించరా? ● దాడి చేసిన వాళ్లను వదిలి ఆత్మరక్షణ కోసం అడ్డుకున్న వాళ్లపై హత్యాయత్నం కేసు పెడతారా? ● చెంగిచర్ల నిషేధిత ప్రాంతమా?....బారికేడ్లు ఎందుకు పెట్టారు? ● స్టేట్ మెంట్ పేరుతో మహిళలను గుంజుకుపోయి కొడతారా? ● కాంగ్రెస్ పాలనలో హిందువులు బతికే పరిస్థితి లేదు ● బాధితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిందే

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పేర్కొన్న మైనారిటీ డిక్లరేషన్ అంటే హిందువులపై దాడులు చేయడమేనా? మహిళలు, గర్భిణీలని చూడకుండా దాడి చేసిన వాళ్లంతా కాంగ్రెస్ దృష్టిలో లౌకిక వాదులా? దాడులు చేసిన దుండుగలను వదిలేసి ఆత్మరక్షణ కోసం అడ్డుకున్న బాధితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయడమే లౌకికవాదమా?అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈరోజు మధ్యాహ్నం మేడ్చల్ జిల్లాలోని చెంగిచర్ల విచ్చేసిన బండి సంజయ్ సంజయ్ అక్కడ పోలీసులు బారికేడ్లు విధించడంపై మండిపడ్డారు చెంగిచర్ల నిషేధిత ప్రాంతమా? మనం పాకిస్తాన్ లో ఉన్నమా? బంగ్లాదేశ్ లో ఉన్నామా? బాధితులంతా పేదలు. తిండికి లేక అల్లాడుతున్నవాళ్లు. వాళ్లను ఆదుకోవడానికి వచ్చే వాళ్లను కూడా అడ్డుకుంటారా?అంటూ ధ్వజమెత్తారు. చెంగిచర్లలో మొన్న జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే. దురదృష్టం ఏమిటంటే ఇక్కడ జరిగిన వాస్తవాలను బయటకు వెళ్లకుండా పేద ప్రజలదే తప్పు అన్నట్లుగా పోలీసులు, కొందరు చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. నిజాం పాలనలో మహిళలను బట్టలిప్పి బతుకమ్మ ఆడించారు. కేసీఆర్ పాలనలో రజాకార్ల పాలనను చూపించారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరమ్మ పాలన ఎట్లుందో ఇప్పుడూ అదే జరుగుతోంది.

తెలంగాణలో హిందువుల పరిస్థితి దారుణంగా ఉంది. హిందువులపై దాడులు జరిగితే శాంతి భద్రతల సాకుతో మీడియాలో సైతం చూపడం లేదు. భైంసాలో కూడా ఇదే జరిగింది. కానీ మసీదుపై కొన్ని రాళ్లు పడితే ఏదో జరిగిపోయిందని మీడియాలో చూపారు.. పోలీసులు, ప్రభుత్వం చెబితే శాంతిభద్రతల సాకుతో హిందువులపై దాడులు జరిగితే టీవీలో చూపకపోవడం దారుణం. నేనడుగుతున్న దాడి చేసిందెవరు?... వాళ్లు దాడులు చేస్తే బాధితులపైనే కేసులు పెట్టి జైలుకు పంపడం ఎంత వరకు న్యాయం? ఇదేమని అడిగితే ఆస్తులు పంచుకున్నట్లుగా బాధితులను ఐదుగురిని జైలుకు పంపినందుకు దాడులు చేసిన వారిలో ఐదుగురిపై మాత్రమే కేసు పెడతారా?.కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్ అంటే ఇదేనా?.... హిందువులు ఎట్లైనా పోనివ్వండి మైనారిటీలు ఏదైనా చేసుకోవచ్చని ఈ దాడుల ద్వారా తెలంగాణ ప్రజలకు చెప్పాలనుకుంటున్నారా? పేదలపై దాడులు చేయించడానికే అధికారంలోకి వచ్చారా? బాధితుల చేతుల్లో మరణాయుధాల్లేవు.

దాడులు చేస్తుంటే ఆత్మరక్షణ కోసం అడ్డుకుంటే హత్యాయత్నం కేసు ఎట్లా పెడతారు? సీఐ గోవింద్ రెడ్డి, ఎస్ఐ అనిల్ మహిళలని కూడా చూడకుండా విచక్షణారహితంగా కొట్టి చిత్రహింసలు పెడతారా? పైగా ఆయనే కొట్టి ఆయనే పడిపోయి తనను చంపబోతున్నారంటూ ఎదురు కేసులు పెట్టాలని చూస్తున్నారు.. అట్లాంటి పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు గర్భిణీ మహిళ : మేం మా ఇంటి వద్ద ఉంటే మీ స్టేట్ మెంట్ తీసుకోవాలంటూ బలవంతంగా పోలీసులు మమ్మల్ని సంతకాలు చేయించుకోవాలని చూశారు. మేం సంతకాలు పెట్టకపోతే మమ్మల్ని బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించుకుని గర్భిణీ అని కూడా చూడకుండా నన్ను స్టేషన్ లో కూర్చోబెట్టారు. విచక్షణారహితంగా కొట్టారు.

# బీసీలకు టికెట్లు దక్కేనా!

● కాంగ్రెస్ తుది జాబితాపై కొనసాగుతున్న సస్పెన్స్

● ఢిల్లీలోనే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి ● 8 స్థానాలపై సుదీర్ఘ కసరత్తు



శ్వతెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీలు ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. తెలంగాణకు సంబంధించి ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. బీజేపీ ఇప్పటికే 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అటు బీఆర్ఎస్ కూడా 17 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించింది. కాంగ్రెస్ మాత్రం కేవలం 9 నియోజకవర్గాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా 8 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. రెండు, మూడు రోజుల్లో కాంగ్రెస్ మిగిలిన అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కసరత్తు కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. వారు కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో పాల్గొటున్నారు. అలాగే అభ్యర్థుల ఎంపికపై కూడా చర్చించే అవకాశం ఉంది. అధిష్ఠానం అభ్యర్థుల ఎంపికకు సంబంధించి రాష్ట్రాలకు చెందిన నేతలు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను స్వీకరిస్తోంది. వారు ప్రతిపాదించిన సూచనల మేరకు అభ్యర్థులను పరిశీలించి ఫైనల్ లిస్టును సీఈసీకి పంపించనుంది. నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ఎమ్మెల్సీ జీవన్రెడ్డి పేరు ఖరారైనట్లుగా వార్తలు వస్తున్నాయి. మెదక్ నియోజకవర్గం నుంచి బీసీ ముదిరాజు సామాజిక వర్గానికి చెందిన నీలం మధు బరిలో దించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. భువనగిరి స్థానంపై సస్పెన్షన్ కొనసాగుతోంది. భువనగిరి టికెట్ బీసీ ఇవ్వాలని డిమాండ్ పెరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. వరంగల్ నుంచి పసునూరి దయకార్, ఖమ్మం పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌కు సంబంధించి టికెట్ ఎవరికి ఇవ్వాలనే దానికి చర్చలు కొన సాగుతోన్నాయి. ఫిరోజ్ ఖాన్ బరిలో దించే అవకాశం కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ గౌడ సామాజిక వర్గానికి సంబంధించి ఒక్క టికెట్ కూడా ఇవ్వకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. బీజేపీ బూర నర్సయ్య గౌడ్, బీఆర్ఎస్ పద్మారావు గౌడ్‌కు అవకాశం కల్పించాయి. దీంతో భువనగిరి స్థానాన్ని గౌడ్లకు కేటాయించాలని డిమాండ్ పెరుగుతోంది.

# మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి?



● మల్కాజ్ గిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరిన డాకా రెడ్డి ● మెదక్ ఎంపీగా పోటీకి దింపేందుకు అధిష్టానం యోచన

● సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి గుర్తింపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికేమెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు డిమాండ్ పెరిగింది.డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం లోని కైతలాపూర్ లో నివాసం ఉంటున్నారు. తాను నివాసం ఉండే ప్రాంతం మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి రావడంతో ఎంపీ టికెట్ కోసం ఆశించి దరఖాస్తు చేసుకున్నారు. అయితే డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ది స్వస్థలం మెదక్ పార్లమెంటు నియోజకవర్గం ఇందులో భాగంగా మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం యూసుఫ్ పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మెదక్ పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మెదక్ పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## దమ్ముంటే రాజీనామా చేసి పోటీకి రా

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో పట్టు నిరూపించుకొనేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. వరుసగా పార్టీ నేతలు కాంగ్రెస్ లో చేరిక, అటు బీజేపీ - కాంగ్రెస్ దూకుడుతో గులాబీ పార్టీ తమ సత్తా చాటుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందులో భాగంగా వచ్చే నెల 13వ తేదీ నుంచి కేసీఆర్ వరుస ఎన్నికల సభ లకు నిర్ణయించారు. ఇటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. అందులో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు.దమ్ముంటే రాజీనామా చేసి.. ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి పోటీ చేయాలని రేవంత్కు కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టు అని తనకు రేవంత్ సవాల్ విసిరారని కేటీఆర్ గుర్తు చేసారు. ఒక్క సీటు కూడా గెలవరు అన్నావు కదా.. మల్కాజ్గిరి సీటులో పోటీ చేద్దాం. తేల్చుకుందాం రా అని అన్నానని వివరించారు. కానీ స్పందన లేదన్నారు. మళ్లీ నోరు ఎత్తలేదు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.మల్కాజ్గిరిలో ఈ ఐదేండ్లలో రేవంత్ ఒక్క పని చేయలేదని విమర్శించారు. రేవంత్కు ధైర్యం వచ్చి రాజీనామా చేసి వస్తే తాను వస్తానని.. తప్పకుండా నిలబడుతానని కేటీఆర్ పేర్కొన్నారు.మల్కాజ్గిరిలో జరిగే పోటీ.. కేవలం వ్యక్తుల మధ్య కాదు.. పోటీ మూడు పార్టీల మధ్యనేనని కేటీఆర్ విశ్లేషించారు. కేసీఆర్ నిలబడ్డారని భావించి పని చేయాలని కేడర్ కు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ నియోజకవర్గం పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో తుఫానులా మెజార్టీ ఇచ్చారని వివరించారు. మూడు లక్షల యాభై ఓట్ల మెజార్టీ వచ్చిందని లెక్కలు చెప్పారు. కాబట్టి ఇప్పుడు ఇతర పార్టీలు మూడున్నర లక్షలు దాటి ముందుకు వచ్చి గెలవాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. కార్పొరేట్ ఎన్నికల్లో మాదిరిగానే ప్రతి ఇంటికి వెళ్లాలని కేటీఆర్ నిర్దేశించారు.

## అసద్‌పై కాంగ్రెస్ అభ్యర్థిగా సానియా మీర్జా

# కలిసొచ్చేదెవరికి..!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు హోరా హోరీగా మారుతున్నాయి. మూడు ప్రధాన పార్టీల మధ్య పోరు ప్రతిష్ఠాత్మకంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారయ్యారు. బీజేపీ నుంచి హైదరాబాద్ అభ్యర్థిగా మాధవీలతను ఎంపిక చేసారు. ఈ సారి హైదరాబాద్ సీటు పైన బీజేపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసి ఈ అభ్యర్థిని ప్రకటించింది. ఇదే సమయంలో కాంగ్రెస్ నుంచి అనూహ్యంగా టెన్నిస్ స్టార్ సానియా మీర్జా పేరు ఖరారైనట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ కొత్త లెక్కలు తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని భావిస్తోంది. 14 సీట్ల లక్ష్యంతో సీఎం రేవంత్ అభ్యర్థుల ఎంపిక..ప్రచార బాధ్యతలు స్వీకరించారు. సీఎంతో పాటుగా పీసీసీ చీఫ్గా ఉన్న రేవంత్కు 17 స్థానాల్లోనూ పార్టీ గెలుపు కీలకంగా మారుతోంది. అందులో భాగంగా అభ్యర్థుల ఖరారు సమయంలో రేవంత్ ఛాయిస్కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి హైదరాబాద్కు సంబంధించి హైకమాండ్ చర్చల్లో అనూహ్య పేరు ప్రతిపాదనకు వచ్చింది. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రముఖ టెన్నిస్ ప్లేయర్ సానియా మీర్జా పేరు దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది.హైదరాబాద్ కు చెందిన సానియా మీర్జా పేరు పైన పార్టీలో ఏకాభిప్రాయం వచ్చింది. టీమిండియా మాజీ కెప్టెన్, హైదరాబాద్ కు చెందిన కాంగ్రెస్ నేత అజాహరుద్దీన్ పేరు తొలుత పరిశీలనలోకి తీసుకున్నారు. అయితే, బీజేపీ నుంచి మహిళను బరిలోకి దించటంతో..కాంగ్రెస్ నుంచి సానియా పేరును ఆజహర్ ప్రతిపాదించినట్లు సమాచారం. దీంతో, వెంటనే కాంగ్రెస్ ముఖ్య నేతలు సానియా కుటుంబ సభ్యులతో టచ్ లోకి వెళ్లారు. తొలుత అంగీకరించకపోయినా..ఆ తరువాత ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. టెన్నిస్ స్టార్ గా పార్టీలకు అతీతంగా సానియా మీర్జాకు హైదరాబాద్ నగరంలో గుర్తింపు ఉంది. స్టార్ ప్లేయర్ గా క్రేజ్ సాధించారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా సానియా మీర్జా పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్తో విడిపోయిన తరువాత సోషల్ మీడియాలో సానియా మీర్జాకు మద్దతుగా నెటిజన్లు ముందుకు వచ్చారు. ఇక, హైదరాబాద్ తొలి నుంచి మజ్లిస్ పార్టీకి కంచుకోటగా ఉంది. ఈ సారి ఎలాగైనా అసద్ను ఓడించాలనేది బీజేపీ ప్లాన్ . అందుకోసం ఏరి కోరి మధవీలతను ఎంపిక చేసారు. మాధవీలత ఇప్పటికే ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అయితే, ఇప్పుడు సానియా మీర్జా పేరును కాంగ్రెస్ అధికారికంగా ప్రకటన చేస్తే హైదరాబాద్ ఎంపీ సీటులో ఎన్నికల పోరు మరింత ఆసక్తి కరంగా మారుతోంది. సానియాతో చర్చల తరువాతనే పేరు తెర మీదకు వచ్చినట్లు చెబుతున్నారు. దీంతో, ఇప్పుడు టెన్నిస్లో అందరినీ ఆకట్టుకున్న సానియా,రాజకీయ రంగంలో ఎంట్రీ ఎలా ఉండబోతోందనేది ఆసక్తిని పెంచుతోంది.

# ఫోన్ టాపింగ్ కలకలం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఫోన్ టాపింగ్ కు సంబంధించిన వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. వాస్తవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రముఖుల ఫోన్లను ట్యాపింగ్ చేశారనే దిశగా ఇప్పుడు దర్యాప్తు చురుకుగా కొనసాగుతున్నది. ఇప్పటికే టాపింగ్ ఆరోపణలతో ముగ్గురు పోలీస్ అధికారులను కూడా అరెస్టు చేశారు. అయితే అసలు విషయంపై తాజాగా అనేక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. అసలు ఫోన్ టాపింగ్ కు బీజం పడింది పంచాయతీరాజ్ శాఖలో అని ప్రచారం జరుగుతోంది. తొలుత ఫోన్ టాపింగ్ అనేది సిబ్బందిపై స్త్రీ నిధి మరియు పంచాయతీరాజ్ శాఖలో ప్రారంభమైందని చెప్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కమిషనర్ ఆఫ్ పోలీస్ కూడా ఫిర్యాదు అందింది .ఈ పరిణామాల నేపథ్యంలోనే ప్రముఖుల ఫోన్ టాపింగ్ ప్రక్రియ ప్రారంభమైంది అని చెబుతున్నారు.పంచాయతీ రాజ్ శాఖలో దీనికి నాంది పలికారు అనే ప్రచారం ఊపొందుకున్నది .దీనికి సంబంధించి మూలాలకు వెళ్లి దర్యాప్తు ప్రారంభిస్తే మరిన్ని కుంభకోణాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఈ వ్యవహారం మరోవైపు పాలక పక్షంలో ప్రకంపనలు సృష్టించే అవకాశాలు ఉన్నాయి. భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి పాల్పడిన మరియు తప్పుడు పనులకు తెరలేపిన అధికారులను ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుండడం విమర్శలకు తావిస్తోంది .ఈ క్రమంలోనే పంచాయతీరాజ్ శాఖలో తొలుత ఫోన్ టాపింగ్ కు పాల్పడ్డారు అనే కొత్తకోణం వెలుగులోకి రావడం సంచలనాత్మకంగా మారింది. దీనికి సంబంధించి ఫోన్ టాపింగ్ వంటి అక్రమాలకు పాల్పడిన కొందరు వివిధ శాఖలకు చెందిన అధికారులకు ప్రస్తుత ప్రభుత్వంలోని పెద్దలు కొందరు మద్దతుగా ఉన్నారని తెలుస్తోంది.

## తెలంగాణ లేబర్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ లేబర్ పార్టీ ని కాంగ్రెస్లో విలీనం చేసామని కాంగ్రెస్ నేత రమేష్ తెలిపారు. లేబర్ పార్టీ అన్ని కమిటీలని రద్దు చేసాం..వారంతా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయాలి . మనకి పార్టీలో అందరితో పాటు పదవులు వస్తాయి . పార్లమెంట్ అభ్యర్థుల గెలుపుకి అందరు కృషి చేయాలి. సీఎం ని కలసి మనకి నామినేటెడ్ పదవులు వచ్చేలా కృషి చేస్తాను..బీజేపీ మతతత్వంతో మానవత్వం మరచిపోయింది. ప్రజల హక్కుల కోసం బీజేపీ ఆలోచించడం లేదు. ఒక్క దళితుడు కూడా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కాలేదు. యూపీలో 400 సీట్లు ఉన్న ఒక్క మైనారిటీ కి కూడా టికెట్ ఇవ్వలేదు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోయింది. రేవంత్ రెడ్డి ని కూతురి పెళ్లి చూడకుండా చేసిన పాపం కెసిఆర్ కి తగిలింది ..అందుకే కవిత జైల్ కి వెళ్ళిందన్నారు.

# కిషన్ రెడ్డిపై కేటీఆర్ విమర్శన్ ఖండించిన రాణి రుద్రమ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి పట్ల రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్రదేవి ఖండించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారని అడుగుతున్న కేటీఆర్ దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. లిక్కర్ దందా కేసులో జైలుకు వెళ్లిన కవిత మాదిరిగానే.. రేపోమాపో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్.. డ్రగ్స్ దందాలు, భూకబ్జాల్లో కేటీఆర్.. కాళేశ్వరంలో అవినీతి బయటకు వస్తే హరీశ్ రావు జైలుకువెళ్లడం తప్పదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ పాలనపై విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఇవాళ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాణిరుదమ్ర దేవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో షాడో సీఎంగా వ్యవహరించిన కేటీఆర్ సికింద్రాబాద్ కు వచ్చి ఇష్టానుసారంగా మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మరోసారి అధికారంలోకి వస్తే సీఎం అవుతానని కేటీఆర్ అనుకున్నడు.

ప్రజలు కుటుంబ పాలన వద్దని బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడగొట్టేసరికి.. కేటీఆర్ మతిభ్రమించి స్థాయి మరిచి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నడు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పట్ల కేటీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృషితో కేంద్రం రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను అభివృద్ధి చేస్తోందన్నారు. ఎంఎంటీఎస్ రెండో దశకు రాష్ట్ర వాటా చెల్లించుకున్నా పూర్తి కేంద్ర నిధులతోనే పూర్తయి, రైళ్లు తిరుగుతున్నాయంటే అది కిషన్ రెడ్డి గారి కృషే...రీజినల్ రింగురోడ్డు నిర్మాణానికి కేంద్రం ముందుకు వచ్చిందంటే అది కిషన్ రెడ్డే కారణం,ఈ రీజినల్ రింగ్ రోడ్డుకు సమాంతరం రింగ్ రైల్ లైన్ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందంటే కిషన్ రెడ్డి కారణం అని అన్నారు.దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు భారత ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి గారికి ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పజెప్పింది. కరోనాతో ప్రపంచం అల్లాడిపోయింది. భారతదేశంలో వ్యాక్సిన్ తయారుచేసి వందదేశాలకు వ్యాక్సిన్లను పంపించి ప్రజల ప్రాణాలు కపాడిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వమే.ఇవిగాక కేంద్రం అనేక అభివృద్ధి పనులు చేసింది. కిషన్ రెడ్డి ఏం చేశారనేది ప్రశ్నిస్తున్న కేటీఆర్.. దమ్ముంటే నిధులపై చర్చకు రావాలి.

# మీ వల్లే ఎన్నో ప్రాణాలు నిలిచాయి



● నౌకలోని భారత సిబ్బందికి బైడెన్ ప్రశంసలు ● నౌక ఢీ కొనడంతో వంతెన కుప్పకూలిన అనూహ్య ఘటన

వాషింగ్టన్: నౌక ఢీకొనడంతో పటాప్స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. సహాయక సిబ్బంది, నౌకలో ఉన్న భారత సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు.

షిప్ తమ నియంత్రణ కోల్పోయిందని గుర్తించిన సిబ్బంది తక్షణమే స్పందించి, మేరీలాండ్ ట్రాన్స్పోర్టేషన్ అథారిటీని అప్రమత్తం చేశారు. దాంతో స్థానిక అధికారులు వంతెనపై రాకపోకలను ఆపివేయగలిగారు. వారి అప్రమత్తత ఎన్నో ప్రాణాలను కాపాడింది అని బైడెన్ వెల్లడించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అత్యవసర పరిస్థితిలో అన్ని వనరులను అందుబాటులో ఉంచామన్నారు. తమ ప్రభుత్వం వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

అమెరికా లోని బాల్టిమోర్లో ఈ భారీ ప్రమాదం జరిగింది. సింగపూర్ జెండాతో డాలీ అనే నౌక బాల్టిమోర్ నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ నౌకను మెర్స్క్ షిప్పింగ్ కంపెనీ అద్దెకు తీసుకుంది. నౌకలోని మొత్తం 22 మంది సిబ్బంది భారతీయులేనని కంపెనీ వెల్లడించింది. వారెవరికీ గాయాలు కాలేదని తెలిపింది.

స్పందించిన భారత ఎంబసీ

ఈ ఘటనపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్(ట్విటర్)లో స్పందించింది.

ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన భారతీయ పౌరుల సహాయార్థం ప్రత్యేక హాట్లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

# ఛత్తీస్‌గఢ్ భారీ ఎన్‌కౌంటర్, ఆరుగురు మావోయిస్టులు మృతి



● మృతుల్లో ఇద్దరు మహిళా నక్సలైట్లు ● తల్పేరు నదీ సమీపంలో కాల్పులు
● ఘటనా స్థలం నుంచి భారీ పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం

రాయ్పూర్... ఛత్తీస్గఢ్లోని బీజాపూర్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. నక్సలైట్లు, పోలీసులకు మధ్య జరిగిన కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు.సిఆర్పిఎఫ్ జవాన్లు, మావోలకు మధ్య ఉదయం నుంచి కాల్పులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఆరుగురి మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఎన్కౌంటర్ జరిగింది. మృతుల్లో ఇద్దరు మహిళా నక్సలైట్ ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. తల్పేరు నదీ సమీపంలో ఈ కాల్పులు జరిగాయి. యాంటీ నక్సల్ ఆపరేషన్లో భాగంగా సిఆర్పిఎఫ్ జవాన్లతో పాటు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, కోబ్రా సిబ్బంది నక్సల్స్పై కాల్పులు జరిపారు.

పీపుల్స్ లిబరేషన్ గొరిల్లాస్ ఆర్మీ కిచెందిన నక్సలైట్లు అక్కడే ఉన్నారన్న సమాచారం అందుకున్న సిబ్బంది అక్కడ నిఘా పెట్టారు. దాదావు 10 మంది మావోయిస్టు అక్కడే ఉన్నారు. వాళ్లపై కాల్పులు జరిపారు. అటు నక్సల్స్ కూడ ఎదురు కాల్పులకు దిగారు. ఉదయం నుంచి ఈ కాల్పులు కొనసాగాయి. కాసేపటికి రెండు వైపులా కాల్పులు ఆగిపోయాయి. ఆ తరవాత ఆరుగురు నక్సల్స్ మృతదేహాల్ని భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకుంది. మృతుల్లో ఇద్దరు మహిళలున్నారు. ఘటనా స్థలం నుంచి భారీ పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో మరి కొందరు నక్సల్స్ గాయపడి ఉంటారని వెల్లడించారు.

# నిజాంబాద్, భువనగిరి ఎంపీ టికెట్లు పద్మశాలిలకు కేటాయించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణ పాత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తకు మురళి లు మాట్లాడుతూ నిజాంబాద్ ఎంపీ టికెట్ పద్మశాలి ముద్దుబిడ్డ ఈరవత్రి అనిల్ కు , భువనగిరి ఎంపీ టిక్కెట్ ను కూడా పద్మశాలిలకు కేటాయించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు.

నిజాంబాద్ , భువనగిరి , కరీంనగర్ నియోజకవర్గలలో రెండున్నర లక్షల కు పైగా జనాభా కలిగిన పద్మశాలీలకు టికెట్ కేటాయించాలని ఏకగ్రీవంగా 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తీర్మానించారు, అంతేకాకుండా మెదక్, వరంగల్, ఖమ్మం, జహీరాబాద్ ,, నాగర్ కర్నూల్ , అదిలాబాద్ , నల్లగొండ , మహబూబ్నగర్ ప్రతి లోక్ సభ నియోజకవర్గంలో లక్ష నుండి రెండు లక్షల జనాభా కలిగిన పద్మశాలీలను ప్రతి రాజకీయ పార్టీ గుర్తించి సీట్లు కేటాయించాలని ఈ సభ తీర్మానించడం జరిగింది త్వరలో అన్ని జిల్లాలలో రాష్ట్ర కమిటీ పర్యటించాలని, పద్మశాలిల సమస్యలను ప్రభుత్వం దృష్టికి , స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించ నైనది. రాష్ట్ర ప్రభుత్వం టెస్కో ద్వారా అమలవుతున్న నేతన్న భీమా చేనేత మిత్ర ,త్రిఫ్ట్ ఫండ్, హెల్త్ కార్డు ఒంటి పథకాలకు నిధులు కేటాయించి వాటిని పునరుద్ధరించాలని కోరారు లేని పక్షంలో పోరాటాలకు కూడా సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే , తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ చేనేత మరియు పవర్ లూమ్ కార్మికుల సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి మురళి తాను కలిసి తీసుకెళ్తామని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు మాట్లాడుతూ అంతేగాకుండా పద్మశ్రీ గజం అంజయ్య , చేనేత రాష్ట్ర, జాతీయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం ప్రధాన కార్యదర్శి వనం విశ్వనాథం టి పి ఎస్ ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ కోశాధికారి బొమ్మ రఘురాం నేత, మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు వుట్టా పాండురంగయ్య , టిపిపిఎస్ గౌరవాధ్యక్షులు మెతుకు సత్యం , రాజకీయ విభాగం అధ్యక్షులు చాలా రమేష్ అఖిలభారతయువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటుక రూప, మీడియా విభాగం అధ్యక్షులు బొమ్మ అమరేందర్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్, యువజన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గౌతం , చిన్ని రాకేష్, మరియు కర్నాటి శ్రీనివాస్ , పెద్ద జగదీష్ రాపోలు జ్ఞానేశ్వర్, తడక రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు మతి భ్రమించింది : పిడమర్తి రవి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ మంత్రి కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి విమర్శించారు. బుధవారం ఆయన గాంధీభవన్లో మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ పై చేసిన వ్యాఖ్యలు మేము ఖండిస్తున్నాం. రేవంత్ రెడ్డి ఢిల్లీ కి పైసలు తీసుకోపోతుండు అనేది హాస్యాస్పదం. ముందు మీ చెల్లెను కాపాడుకోమీ చెల్లె తిహార్ జైలు కి వెళ్ళింది.నువ్వు చర్లపల్లి జైలు కి పోవడం ఖాయం.కి కుటుంబ సభ్యులు అందరు జైలు కు పోతారు.ప్రజలకి మీ మీద ఎంత వ్యతిరేకత ఉందొ మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చూసారు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో చూస్తారుకమిషన్లు దండుకున్నది అవినీతి కి పాల్పడింది మీరు.మీకు దమ్ముంటే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయండి.అనంతరం గజ్జెల కాంతం మాట్లాడుతూ కేటీఆర్ కుటుంబం గురించి రాష్ట్ర ప్రజలకే కాదు దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసు అన్నారు. మీరు పదేండ్లుగా ఎంత దోచుకున్నారో విచారణ జరుగుతుంది. రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తే నాలుక కోస్తాం జాగ్రత్త ఎన్నికలు అయిపోగానే రేవంత్ రెడ్డి బీజేపీ లో చేరుతరాని రాజకీయ పై అవగాహన లేకుండా మాట్లాడుతున్నావు.

తెలంగాణా రాగానే రాష్ట్రాన్ని దోచుకొనికి నిన్ను నీ అయ్యా అమెరికా నుండి రప్పించి మంత్రి నీ చేసిండు నీకు అదొక్కటే తెలుసు రాజకీయం తెల్వదు. మా సీఎం కాదు ముందు మీ బావ పోకుండా చూసుకో.మా చెల్లిని అరెస్ట్ చేయొద్దని ఢిల్లీ వెళ్లి వాళ్ళ కాళ్ళు మొక్కి వచ్చింది నువ్వు బావ బామర్దులు మీరు వెళ్లి ఢిల్లీ వెళ్లి బీజేపీ తో మంతనాలు చేసింది మీరు కాదా.చెల్లిని అరెస్ట్ చేయద్దని చెప్తే అవినీతి కి పాల్పడ్డారని మిమ్మల్ని మోదీ పట్టించు కోలేదు. కాంట్రాక్టర్లను బెదిరించేది మీరు మీ కుటుంబం. ముందు మీ బావ ఉన్న ఎమ్మెల్యే లను అందరిని బీజేపీ లోకి తీసుకెళ్లకుండా చూసుకో. మా ప్రభుత్వం ఏర్పాటు అయ్యి మూడు నెలలు మాత్రమే రోజుకు 18 గంటలు పని చేస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటే పాలన కొనసాగిస్తున్నారు మీ చెల్లి పదేండ్లు తిహార్ జైల్లో ఉంటది నువ్వు కూడా అక్కడకే పోతావు. ఫోన్లు టాపింగ్ చేసింది మీరు కాదా. మీరు అందరిని బెదిరించి బ్లాక్ మేల్ చేస్తూ వేల కోట్లు సంపాదించారు. అన్నీ దుర్మార్గమైన పనులు చేశారు కాబట్టే మీకు శిక్ష తప్పదుఎన్నికలు అయిపోగానే కేటీఆర్,కెసిఆర్,హరీష్ రావు అందరు జైలుకి పోవడం ఖాయం అన్నారు. అన్నీ అవినీతి పనులు బయట పడుతాయని ఇష్టమునట్లు మాట్లాడుతున్నారు మీ అవినీతి సోమ్మంతా కక్కించే వరకు రాష్ట్ర,కేంద్రప్రభుత్వాలు ఊర్కోవని హెచ్చరించారు.

# మెట్టు దిగిన విహెచ్



## సీఎంతో భేటీ.. అండగా ఉంటానని రేవంత్ రెడ్డి భరోసా

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాజకీయాల్లో అనుహ్య పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ల మధ్య అంతర్గత విభేదాలు లేవని నిరూపించేందుకు ప్రయత్నించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ నేపథ్యంలోనే తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు కలుసుకున్నారు. ఇటీవల ఎన్నికల్లో టికెట్ ఆశించ భంగపడ్డ విహెచ్ గత కొన్నిరోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఏకంగా ఇటీవల మీడియా ముందు వచ్చి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌తో విహెచ్ కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇటీవల వీహెచ్ ఖమ్మం లోకసభ టికెట్‌ను ఆశించారు. తనకు దక్కే అవకాశం లేదని తెలుసుకున్న వీహెచ్ అలకబూనారు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. ఈ విషయం తెలుసుకున్న సీఎం రేవంత్.. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌తో భేటీ అయ్యి చర్చించారు. బుజ్జగింపులు, సంప్రదింపుల తర్వాత బుధవారం వి.హనుమంతరావును సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లారు మహేశ్ కుమార్ గౌడ్. మర్యాదపూర్వకంగా వీహెచ్ పలకరించిన సీఎం రేవంత్.. అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసాఇచ్చారు. అలాగే ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. ఇదిలావుంటే, ఎంపీ టికెట్ ఆశించిన వీహెచ్ ఇటీవల సీఎం రేవంత్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం ఒక సైడే వింటున్నారురెండో సైడ్ కూడా వినాలంటూ గుస్సా అయ్యారు. భజనపరులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సీఎం ఆలోచనలో మార్పు రావాలన్నారు. సీఎం సమయం ఇవ్వడం లేదని, ప్రత్యర్థి పార్టీల నేతల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్‌లో చేరాలని ఆహ్వానిస్తున్నారు, కానీ పార్టీలోని సీనియర్లను పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి తన స్థాయిని తగ్గించుకుంటున్నారన్నదే తన ఆవేదన అన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతలకు ఎంపీ టిక్కెట్లు ఇచ్చి.. నిజమైన కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే వి.హనుమంతరావును దగ్గరకు పిలిపించుకుని సముదాయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# కాంగ్రెస్‌లోకి మదన్ రెడ్డి



## బీఆర్ఎస్ ఖాళీ అవుతోందా?

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ కు షాకులు తగులుతూనే ఉన్నాయి. బీఆర్ఎస్ నుంచి చాలా మంది పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. బీఆర్ఎస్ కు షాకులు తగులుతూనే ఉన్నాయి. బీఆర్ఎస్ నుంచి చాలా మంది పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. గతంలో కూడా ఇలాగే కాంగ్రెస్ నుంచి ఎక్కువ మంది నేతలు బీఆర్ఎస్ లో చేరినట్లు ఇప్పుడు అదే సీన్ రిపీట్ అవుతోంది. దీంతో బీఆర్ఎస్ కు మింగుడు పడటం లేదు. ఆనాడు తమదే సరైన పార్టీ అని ప్రచారం చేసుకున్న బీఆర్ఎస్ ప్రస్తుత పరిస్థితిని విమర్శిస్తోంది. తాజాగా మరో వికెట్ పడబోతోంది. బీఆర్ఎస్ సీనియర్ నేత, కేసీఆర్ కు సన్నిహితుడు, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు జీర్ణించుకోలేపోతున్నాయి. సొంత పార్టీ నేతలు ఇలా క్యూ కట్టడం వారిని వేధిస్తోంది. రానురాను పార్టీ మొత్తం ఖాళీ అయ్యేపరిస్థితి ఉందని తెగ బాధపడుతున్నారు. ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేయాలని భావిస్తోంది. కానీ అందుకు సరైన మార్గమేంటని ఆరా తీస్తున్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో చేరుతున్నారని పార్టీ వర్గాల భోగట్టా. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెదక్ సీటు ఇస్తామని చెప్పి ఇప్పుడు వెంకట్రామిరెడ్డికి ఇవ్వడంతో కినుక వహించిన మదన్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయ్యారని తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల తరువాత మొత్తం ఖాళీ అవుతుందంటున్నారు. పార్టీలో ముఖ్య నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. దీంతోనే బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకు దిగజారిపోతోంది. కాంగ్రెస్ లో చేరితో కనీసం నామినేటెడ్ పోస్టులైనా వస్తాయని చాలా మంది కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నారని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ లో కి వెళ్లాలని నిర్ణయించున్న నేపథ్యంలో పార్టీ నేత్లో భయం పట్టుకుంది. వారిని వెళ్లకుండా చేయడంలో వారికి ఆత్మస్థైర్యం నింపాలని చూస్తున్నారు. బీఆర్ఎస్ తోనే భవిష్యత్ ఉందని చెప్పేందుకు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే వారిలో ధైర్యం నింపాలని చూస్తున్నారు. దీని కోసం పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇలా బీఆర్ఎస్ నేతల అంతర్మథనం కొనసాగుతోంది

## కేజ్రీవాల్ అరెస్టుపై స్పందించిన..

# అమెరికా దౌత్యవేత్తకు సమన్లు



న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్పై అమెరికా విదేశాంగ శాఖ చేసిన వ్యాఖ్యలకు భారత్.. ఆ దేశ దౌత్యవేత్తకు సమన్లు పంపింది. బుధవారం అమెరికా తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బెనాను.. భారత విదేశీ వ్యవహారాల కార్యాలయానికి పిలిపించుకొని సుమారు 40 నిమిషాల పాటు చర్చించినట్లు తెలుస్తోంది. మంగళవారం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ అరెస్టుపై అమెరికా స్పందించిన విషయం తెలిసిందే కేజ్రీవాల్ అరెస్టుకు సంబంధించిన నివేదికలను ఆమెరికా ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తోందని తెలిపింది. ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సాహిస్తున్నామని పేర్కొంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు. ఈ కేసులో సమయానుకూల, పారదర్శక న్యాయ ప్రక్రియ జరుగుతుందని ఆశిస్తున్నాం అని సీఎం కేజ్రీవాల్ అరెస్టుపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్.. ఆ దేశ రాయబారికి సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది..

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల కాజేతపై

# స్పందించిన హరీశ్ రావు కార్యాలయం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ సర్కార్ హయాంలో మాజీ మంత్రి హరీశ్ రావు చెంత పీఏగా పని చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కాజేశారన్న ఆరోపణలపై హరీశ్ కార్యాలయం ప్రకటన జారీ చేసింది. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఆ ప్రకటనలో ఏముందంటే..హరీశ్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేశాడనే ప్రచారాన్ని ఖండిస్తున్నాం. వాస్తవం ఏంటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు గారి వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ కార్యాలయంలో పనిచేసేవారు. మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత 06-12-2023 రోజున కార్యాలయ సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్‌తో కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై

# మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టబోమని ఆమె అన్నారు. తన భర్త కొండా మురళీ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని ఆమె వ్యాఖ్యానించారు. సీఎం కూతురుగా ఉన్నప్పుడు లిక్కర్ అక్రమ వ్యాపారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. అవినీతి సొమ్ముతో కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం అవినీతిలో బీజేపీకి వాటా ఉందని, మేఘా కృష్ణారెడ్డి బీజేపీకి వెయ్యి కోట్ల రూపాయలను పార్టీ ఫండ్‌గా ఇచ్చారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం అవినీతిపై నోరు మెదపడం లేదని అన్నారు. ఇక మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి మాట్లాడుతూ.. కొత్త-పాత కార్యకర్తలను కలుపుకుని పోతామని అన్నారు. వారంలో ఐదు రోజులు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటామని ప్రజలు, పార్టీ శ్రేణులకు ఆయన హామీ ఇచ్చారు.

# దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ హైకోర్టులో దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు అయింది. ఆయనపై అనర్హత వేటు వేయాలని రాజు యాదవ్ ఆ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై గెలుపొందిన దానం నాగేందర్.. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్.. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయడం చట్ట పరంగా రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ అన్నారు. దానం నాగేందర్‌పై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. దానంపై అనర్హత వేటు వేయాల్సిందిగా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. కాగా దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశముంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను ముద్దాయిగా చేర్చాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను చేర్చాలని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. గతంలో దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా తన ఫోన్ కూడా ట్యాప్ చేసి తన ప్రచార తీరు తెన్నులను తెలుసుకుని ఇబ్బందులకు గురి చేశారని ఆయన ధ్వజమెత్తారు. దానికి సంబంధించి రెండో ముద్దాయిగా మాజీ మంత్రి హరీష్ రావు, మూడో ముద్దాయిగా అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చాలని డిమాండ్ చేశారు. వారితోపాటు అప్పటి డీజీపీని కూడా ముద్దాయిగా చేర్చాలని రఘునందన్‌రావు అన్నారు.

# కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం : యెన్నం శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటకు వచ్చాక.. మాజీ మంత్రి మేకపోతు గంభిర్యం ప్రకటిస్తున్నారని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో కెసిఆర్, జైలు కు వెళ్లాసిందే. నవీన్ రావు, శ్రవణ్ రావు సర్వేంట్ ఎక్విప్మెంట్ కొనుగోలు చేశారు. సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఈ విషయం లో మీ ప్రమేయం లేకపోతే లైవ్ డీటేక్టర్ కు వస్తారా..? ఫోన్ ట్యాపింగ్ విషయం లో కెసిఆర్ ఎందుకు మాట్లాడటం లేదు.

పదేండ్ల పాలన లో ప్రయివేట్ ట్యాపింగ్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేశారు. శ్రవణ్ రావు, నవీన్ రావు ఫోన్ ట్యాపింగ్ తో వ్యక్తులను బెదిరించి వందల కోట్లు దండుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయం లో సిట్ వేసి.. లోతైన దర్యాప్తు చేయాలి.ధరణి లో కొన్ని వందల ఎకరాలు నవీన్ రావు పేరు పై బదాలహించారు. నిఘా వ్యవస్థ ను దుర్వినియోగం చేశారు.చెల్లి కవిత తీహార్ జైలుకు వెళ్తే.. మాత్రం సీటు కోసం గోవా లో చిందులు వేశాడు. సీఎం రేవంత్ ను విమర్శించే అర్హత లేదు. అన్ని బాగున్నప్పుడు మీ ఫ్యామిలీ మెంబెర్స్ పోటీ చేయడం కాదు.. ఇప్పుడు ఎందుకు చేయడం లేదు. ముగ్గురు కుటుంబ సభ్యులు మూడు చోట్ల పోటీ చేయాలని యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## వడ్డేవల్లి శరణ్ చౌదరి ఫిర్యాదుపై సీఎం ఆదేశాలతో విచారణ ప్రారంభం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయలో తనపై అక్రమ కేసులు బనాయించి కేసు నమోదు చేయడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో సీఎం ఆదేశాల మేరకు విచారణ ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో గత ప్రభుత్వాలు జరిగిన అవినీతి అక్రమాల పై, ఫోన్ టాపింగ్ వ్యవహారంపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో బంజారా హిల్స్ నివాసి దుబాయ్ లో ఉన్న వడ్డేవల్లి శరణ్ చౌదరి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీలకు ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను అక్రమంగా నిర్బంధించి అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు పేర ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించారని, మరో 50 లక్షల నగదును తీసుకున్నారంటూ బంజారాహిల్స్ లో ఉండే వ్యాపారి శరన్ చౌదరి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. 2023, ఆగస్ట్ 21న తాను కార్యాలయానికి వెళుతుండగా సివిల్ దుస్తుల్లో వచ్చి అడ్డుకున్న కొందరు తాము పోలీసులమని చెప్పి సీసీఎస్ కు తీసుకెళ్లారు. సిసిఎస్ ఏసిపి ఉమా మహేశ్వర్ రావు తాను పలువురి నుంచి అక్రమంగా డిపాజిట్ లు సేకరించినట్టు కేసు నమోదుచేసి బెదిరించారు. అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, డీసీపీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు.

బలవంతంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు విజయ్ పేరు మీద ఇల్లును రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయంలో సిసిఎస్ ఏసిపి ఉమా మహేశ్వరరావు తనపై అక్రమ కేసు నమోదు చేసి ఇబ్బందుల గురి చేశారని సీఎంకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పోలీసులు ఆయనకు ఫోన్ చేసి ఇండియాకు రమ్మన్నట్లు సమాచారం. వడ్డేవల్లి చరణ్ చౌదరి ఇండియాకు వచ్చి మరిన్ని ఫిర్యాదులు చేస్తే గత ప్రభుత్వ సహాయం లో ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని సీనియర్ పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# ఎన్నికల సమరానికి మేము సిద్ధం

**● అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారు ● దుష్టచతుష్టయాన్ని ఓడించేందుకు మీ అర్జునుడు సిద్ధం ● ప్రతి రంగంలోనూ విప్లవానికి మారుపేరుగా మార్పులు తీసుకొచ్చాం ● నాపై బురద జల్లేందుకు నా చెల్లెమ్మల్ని తీసుకొచ్చారు ● మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ప్రజల మద్దతు లేని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ తన వాళ్లనే చంద్రబాబు తన మీద ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకా చిన్నాన్నను అన్యాయంగా అతిదారుణంగా చంపారు. ఆ హంతకులెవరో ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసు. చంపిన హంతకుడు బహిరంగంగా తిరుగుతున్నాడు. ఆ హంతకుడికి మద్దతు ఎవరిస్తున్నారో అంతా చూస్తున్నారు. ఆ చంపినోడు ఉండాల్సింది జైల్లో. కానీ, నేరుగా నెత్తిన పెట్టుకుని మద్దతు ఇస్తోంది చంద్రబాబు, చంద్రబాబుకి సంబంధించిన యెల్లో మీడియా. ఈ వ్యవహారంలో రాజకీయ లబ్ధి కోసం తపించిపోతున్న ఒకరిద్దరు నావాళ్లు భాగం అయ్యారు. ఇంతటి దారుణం చేసి నన్ను దెబ్బ తీయాలనుకుంటున్నారు. ఇది కలియుగం కాకపోతే ఇంకేంటి?. ఇంత కన్నా అన్యాయం ఉంటుందా? అని మీ అందరి ప్రేమానురాగాల మధ్య నిల్చొని అడుగుతున్నా. ప్రజల మద్దతు లేని చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయం చేసినా నేను మాత్రం ప్రజల పక్షం ఉంటా అని గర్వంగా చెబుతున్నా. నాపై బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారు. అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ నా పై యుద్ధానికి కలిసి కట్టుగా వస్తున్నారు. ఇది చాలదన్నట్లు నా ఇద్దరు చెల్లెల్ని తీసుకొస్తున్నారు. కానీ, నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నా. నాకు ప్రజల అండగా, దేవుడి దయ ఉన్నాయి. విలువలు లేని రాజకీయం ఎవరికి స్ఫూర్తి అన్నారు. నా విజయాలకు కారణమైన మీ అందరికీ కృతజ్ఞతలు. 58 నెలల పాలనలో ప్రతి రంగంలోనూ మార్పులు తీసుకొచ్చాం. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశాం. వైఎస్సార్ జిల్లా నేలమీద..ఈ పొద్దుటూరు గడ్డమీద..నన్ను మీ బిడ్డగా భావించి నిరంతరం కాపాడుకుని ఎవరు ఎన్ని కష్టాలు పెట్టినా.. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఎన్ని సమస్యలు సృష్టించినా నన్ను కాపాడుకున్న మీకు పేరు పేరునా కృతజ్ఞతలు. ఈ రోజు నా ముందు కనిపిస్తున్న స్థాయిలో ఈ జిల్లాలో ఎప్పుడూ సమావేశం జరిగి ఉండదు. ఓ మహా సముద్రం కనిపిస్తోంది. మంచికి మద్దతు పలికే ఇంతటి మహా ప్రజా సైన్యం మధ్య మన ప్రజా జైత్రయాత్రకు ముందు వరసలో మన వైఎస్సార్‌సీపీ పార్టీ జెండా తలెత్తుకుని ఎగురుతోంది ఇక్కడే. అధికారాన్ని పేదల భవిష్యత్తు కోసం రైతులు, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, భావితరాలు, మన గ్రామాలు, ఇంటింటి అభివృద్ధి, సంక్షేమం కోసం ఒక బాధ్యతగా ఈ 58 నెలల పాలనలో ప్రతి రంగంలోనూ విప్లవానికి మారుపేరుగా మార్పులు తీసుకొచ్చాం. ఎప్పుడూ జరగని విధంగా రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయలు లంచాలు, వివక్ష అనేవి లేకుండా నేరుగా ప్రజల చేతుల్లో ఉంచి ప్రజా ప్రభుత్వ అజెండా. ఇక్కడ కనిపిస్తున్న మన జెండా కాబట్టే చెబుతున్నా ఈ జెండా తలెత్తుకుని ఎగురుతోందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, చూసినా కోట్ల గుండెలు, మన పార్టీకి, ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ 2024 ఎన్నికల సమరానికి సిద్ధం అంటున్నాయన్నారు. కాబట్టే ఈ జెండా మరే ఇతర జెండాతోనూ జతకట్టడం లేదు. లక్షల సింహాల గర్జన చరిత్రలో చిరస్థాయిగా గుర్తుండి పోతుందన్నారు.

గట్టిగా గర్జించండి..మేమంతా సిద్ధమేనని : పేదల ఇంటింటి అభివృద్ధికి అడ్డుపడుతున్నా ఈ దుష్ట చతుష్టయాన్ని చిత్తుగా ఓడించేందుకు పాంచజన్యం పూరించేందుకు శ్రీకృష్ణుడిలా మీరంతా సిద్ధమేనా?. మీ అర్జునుడు సిద్ధంగానే ఉన్నాడు. మే 13న ఫ్యాన్ మీద రెండు ఓట్లు వేసి మరో వంద మందికి చెప్పి ఓట్లు వేయించి మనందరి పార్టీని గెలిపించేందుకు, అభివృద్ధి నిరోధకులను పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా?. 2024 ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉన్నాం. నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు 45 ఏళ్ల అనుభవం ఎన్నికలప్పుడు మాత్రమే చంద్రబాబుకు మేనిఫెస్టో గుర్తుకొస్తుంది. ఎన్నికలయ్యాక బాబు ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేస్తాడు. వైఎస్ వివేకాను ఎవరు చంపారో అందరికి తెలుసు. హంతకుడికి నా వాళ్లు మద్దతిస్తున్నారు. పేదల భవిష్యత్తుకు అడ్డుపడుతున్న దుష్ట చతుష్టయాన్ని ఓడించాలి. దుష్టచతుష్టయాన్ని ఓడించేందుకు మీ అర్జునుడు సిద్ధం. నేను దేవుడు, ప్రజలనే నమ్ముకున్నా. చంద్రబాబు మేనిఫెస్టోలోని 10 శాతం హామీలను కూడా నెరవేర్చలేదు. మన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత మనది. చంద్రబాబు వదిన చుట్టం కంపెనీకి బ్రెజిల్ నుంచి డ్రగ్ వచ్చాయి. తప్పు చేసేది వారు. నెపం నెట్టేది మనపై అని జగన్ అన్నారు.





ఇడుపులపాయలో జగన్‌తో వైఎస్ విజయలక్ష్మి : వైఎస్ విజయలక్ష్మి రాజకీయంగా తన కుమారుడి వైపే ఉన్నారని పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన తర్వాత ఒక్క సారి కూడా షర్మిలతో కనిపించని విజయమ్మ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభం సందర్భంగా ఇడుపుల పాయలో వైఎస్ సమాధికి నివాళి అర్పించేందుకు జగన్ కలిసి వచ్చారు. ప్రార్థనలు చేశారు. ఈ పరిణామంతో విజయమ్మ కుమారుడు జగన్ వైపే ఉన్నట్లు రాజకీయంగా సంకేతాలు వెళ్లినట్లే అనుకోవచ్చు.

రాజకీయంగా కుమారుడికే మద్దతు : రాజకీయంగా విజయలక్ష్మి తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని ఇటీవల పరిణామాలు నిరూపిస్తున్నాయి. కుమార్తె తెలంగాణలో పార్టీ పెట్టుకున్న తర్వాత పూర్తిగా షర్మిలకే అండగా నిలిచారు. తెలంగాణలో షర్మిలకు అండగా ఉండటానికే అంటూ వైఎస్ఆర్‌సీపీ గౌరవ అధ్యక్షురాలిగా రాజీనామా చేశారు. తెలంగాణకు వెళ్లారు. అక్కడ షర్మిల చేసిన పోరాటాల్లో తాను కూడా పాల్గొన్నారు. షర్మిలను అరెస్టు చేసినప్పుడు పోలీసులపై తీవ్ర విమర్శలు చేశారు.

## సీఎం క్యాంప్ ఆఫీసుకు కంటైనర్.. ఎందుకొచ్చింది.. ఏం తెచ్చింది



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల ప్రచారానికి వెళుతుంటే రోజూ తన కాన్వాయ్ ను తనిఖీ చేసే పోలీసులకు సీఎం క్యాంప్ ఆఫీసులోకి కంటైనర్ వెళ్లడం కనిపించలేదా అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రశ్నించారు. ఆ కంటైనర్ మిగతా వాహనాలలాగా కాకుండా రాంగ్ రూట్ లో వెళ్లడం, సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ కంటైనర్ సీఎం క్యాంప్ ఆఫీసుకు ఎందుకొచ్చింది.. ఏం తెచ్చిందంటూ నిలదీశారు. ఇందులో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన పోలీసులకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. కంటైనర్ ను తనిఖీ చేయకపోవడానికి కారణం చెప్పాలని డిమాండ్ చేశారు. అందులో ఏముంది..? బ్రెజిల్ సరుకా లేక లిక్కర్ లో మెక్కిన వేల కోట్ల డబ్బా? లేక లండన్ పారిపోయేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయా.. ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలన్నారు. ఏపీ సెక్రటేరియట్ లో ఇన్నాళ్లూ దాచిన దొంగ ఫైళ్లు తరలించారా.. ఏం చేశారో, కంటైనర్ లో ఏం తరలించారో ఏపీ డీజీపీ చెబుతారా? అంటూ నారా లోకేశ్ ప్రశ్నించారు.

## పవన్ కల్యాణ్ నిర్ణయమే ఫైనల్ విరుద్ధంగా మాట్లాడితే చర్యలు తప్పవు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :ఏపీ ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలు కూటమిగా పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. అభ్యర్థులకు టికెట్ల కేటాయింపుల విషయంలో టీడీపీ, జనసేన పార్టీలు కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. టికెట్ దక్కని ఆశావహులు సొంత పార్టీపై విమర్శలు ఎక్కుపెట్టడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన అభ్యర్థుల విషయంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీసుకునే నిర్ణయమే అంతిమమని నాగబాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ ప్రధాన కార్యవర్గంతో చర్చించిన అనంతరం పవన్ ఒక నిర్ణయానికి వస్తారనే విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని కోరారు. అధ్యక్షులు ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందుకు విరుద్ధంగా బహిరంగ వేదికలు, మీడియా, సామాజిక మాధ్యమాలలో మాట్లాడితే అది పార్టీ వ్యతిరేక చర్యగా పరిగణించబడుతుందని చెప్పారు. ఇటువంటి అంశాలపై పార్టీ కాన్ ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్ విభాగం బాధ్యులతో చర్చిస్తుందని... సంబంధిత వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైసీపీకి సంబంధించిన తాయిలాలపై విచారణ జరపాలి

**● ఎన్నికల కమిషన్‌కు వర్ల రామయ్య ఫిర్యాదు ● తాయిలాలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టాలని వైసీపీ నాయకుల ప్రయత్నిస్తున్నారు ● సహజ వనరులను దోచేసి దాచుకున్న సొమ్మును ఎన్నికల్లో వాడుకోడానికి ఇప్పుడు బయటకు తీస్తున్నారు ● ఎన్నికల అక్రమాలపై అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు ● తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఓటర్లను వైసీపీ నేతలు ప్రలోభ పెడుతున్నారని భారీ ఎత్తున తాయిలా లిచ్చి ఓట్లను కొనాలని చూస్తున్నారని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. సహజ వనరులు, కల్తీ మద్యం నుంచి అక్రమంగా సంపాదించిన సొమ్మును ఎన్నికల్లో వాడుకోవాలని వర్ల రామయ్య దుయ్యబట్టారు. శ్రీ కాళహస్తి నియోజకవర్గంలోని గోడౌన్ లో దొరికిన మెటీరియల్‌ను సీజ్ చేయడంతో పాటు మిగిలిన మరో గూడౌన్‌కు కూడా ఓపెన్ చేసి వాటిపై సమగ్ర విచారణ జరపాలని ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి వర్ల రామయ్య, బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ, టీడీపీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరు అఖిల్ ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అడ్మినిస్ట్రేషన్ మొత్తం ఎన్నికల కమిషన్ చేతిలోకి వెళ్ళాలి. కానీ రాష్ట్రంలో ఆ పరిస్థితులు ఉన్నాయా అని మాకు అనుమానం కలుగుతోంది. భారీ ఎత్తున తాయిలాలు ఇచ్చి ఓట్లను కొనాలని అధికార పార్టీ చూస్తుంది. మంగళవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పాత ఎయిర్ పోర్టు రోడ్డులోని మూడు గూడౌన్‌లకు భారీ ఎత్తున తాయిళాలు చేరాయి. వాటిని తెలుగుదేశం కార్యకర్తలు పట్టుకున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే సామాగ్రిని గూడౌన్‌లో పెడుతున్నారని ఎన్నికల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. సాయంత్రం 4 గంటలకు మరలా సీ-విజిల్ యాప్ ద్వారా రెండు సార్లు ఫిర్యాదు చేశారు. తర్వాత స్థానిక రిటర్నింగ్ అధికారికి కూడా ఫిర్యాదు చేశారు. ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదు. ఎప్పటికో ఒక తహసీల్దార్ వచ్చి ఇది పెద్ద కేసు అని చెప్పి భయపడి వెళ్ళిపోయాడు. అనంతరం ఫ్లైయింగ్ స్క్వాడ్ అంటూ ఓ మహిళా అధికారి కొంతమంది అధికారులతో అక్కడి వచ్చి దీని గురించి మా పై-అధికారులకు తెలయపరుస్తామని చెప్పి కారులో నుంచి బయటకి కూడా దిగకుండా జంక్కేశారు. అక్కడున్న మూడు గూడౌన్‌లలో ఒక దాంట్లో మెటీరియల్‌ను దించుతున్నారు. మరో రెండు గూడౌన్‌లలో రూ.500 కట్టలు ఉన్నాయని అక్కడి వర్కర్లు చెబుతున్నారు. రాత్రి 12.20 నిమిషాలకు ఎన్నికల ప్రధాన అధికారికి మెయిల్ ద్వారా నేను ఫిర్యాదు చేశాను. ఎవరిని అయినా పంపించండని కోరినా ఎవరూ కూడా అక్కడికి రాలేదు. ఏం చేయాలో తెలియక కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మా రాజ్యసభ సభ్యుడు ఫిర్యాదు చేశారు. మా నాయకులు అందరూ కలిసి చిత్తూరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఇది నా బాధ్యత కాదనే విధంగా కలెక్టర్ బదులిచ్చాడు. మేమిచ్చిన ఫిర్యాదును కన్నెత్తి కూడా కలెక్టర్ చూడలేదన్నారు. ఈ రకంగా అధికారులు వ్యవహరిస్తే న్యాయం ఎట్లా జరుగుతది? రాష్ట్రం మీ కంట్రోల్‌లో ఉందా? జగన్ రెడ్డి చేతిలో ఉందా? అని ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమర్ మీనా గారితో ఫోన్‌లో మాట్లాడి చర్యలు తీసుకోండని కోరాను. ప్రభుత్వ అధికారులందరూ ఎన్నికల కమిషన్ అధీనంలో ఉండాలి. కానీ కొంతమంది అధికారులు జగన్ రెడ్డి, చెవిరెడ్డి, ఆయోధ్య రామిరెడ్డి వంటి వారి కంట్రోల్‌లో ఉంటున్నారని వివరించాను. అప్పుడు మరో తాహసీల్దార్‌ను సంఘటనా స్థలానికి సీఈవో పంపించారన్నారు. మూసి ఉన్న మరో గోడౌన్‌ను తెరివగా గోడౌన్ నిండా చేతి వాచులు బాక్సులు, కుక్కర్లు, చీరలు, బొట్టు బిల్లలు, మేకప్ కిట్స్, జాకెట్ పీసులు, హ్యాండ్ ఫ్యానులు నిండి ఉన్నాయి. మూడో గోడౌన్‌లో ఇంకేముంటాయో! అందులో సారా నుంచి, ఖనిజ సంపద నుంచి దోచుకున్న సొమ్మంతా మూడో గోడౌన్లో ఉన్నాయని మా వాళ్ళు అభిప్రాయపడుతున్నారు. పౌర సరఫరాల గోడౌన్‌లాగా రేణిగుంటలో గోడౌన్‌లు ఏర్పాటు చేసి అక్కడ నుంచి రాష్ట్రమంతటా పంపిణీ చేయాలని చూస్తున్నారు. మా నాయకుల్లో ఒకరికి చెవిరెడ్డి ఫోన్ చేసి ఇది చాలా పెద్ద వాళ్ళు ఉన్న వ్యవహారం. మీరు నోరు మూసుకొని వెళ్ళండని బెదిరించాడు. చెవిరెడ్డి మాట్లాడిన ఆడియోను కూడా ఫిర్యాదుతో జత చేశాం. డీజీపీ ముఖారవిందాన్ని చూసే అదృష్టం తెలుగుదేశం నేతలకు లేదు. ఆయన కేవలం వైసీపీకే డీజీపీ అంట.

అందుకే అతనికి ఫిర్యాదులు చేయడం మానేసాం. జగన్ రెడ్డి, వైసీపీ నాయకుల అక్రమ సంపదతో మూడో గోడౌన్ నిండి ఉందని మా అనుమానం. ఆ గోడౌన్‌ను తెరవాలని ఈసీని కోరాం. రాష్ట్రాన్ని తమరి కంట్రల్‌లో తీసుకోవాలని సీఈవోకి విజ్ఞప్తి చేశాం. తప్పకుండా మూడో గోడౌన్‌ను ఓపెన్ చేయిస్తామని, ఓటర్లను ప్రలోభాలు పెట్టడానికి స్టోర్ చేసినవాటన్నింటిని సీజ్ చేస్తామని, మేము ఎవరికి సమాధానం చేప్పాల్సిన అవసరం లేదు. కేవలం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మాత్రమే మేము సమాధానం చేప్పాలి. మేము ఎవరి ప్రలోభాలకు లోను కావడం లేదు. మూడు గోడౌన్‌లోని నాన్ పర్మిటెడ్ మెటీరియల్ మొత్తాన్ని సీజ్ చేస్తామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.

## నిజామాబాద్, భువనగిరి ఎంపీ టికెట్లు పద్మశాలిలకు కేటాయించాలి

**● చేనేత, టెక్స్ టైల్ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్‌లు నియమించాలి ● చేనేత పథకాలు పునరుద్ధరించాలి ● త్రిఫిట్, చేనేత మిత్ర పథకాలకు నిధులు కేటాయించాలి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ పాత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తకు మురళి లు మాట్లాడుతూ నిజాంబాద్ ఎంపీ టికెట్ పద్మశాలి ముద్దుబిడ్డ ఈరవత్రి అనిల్ కు , భువనగిరి ఎంపీ టిక్కెట్ ను కూడా పద్మశాలిలకు కేటాయించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు నిజాంబాద్ , భువనగిరి , కరీంనగర్ నియోజకవర్గలలో రెండున్నర లక్షల కు పైగా జనాభా కలిగిన పద్మశాలీలకు టికెట్ కేటాయించాలని ఏకగ్రీవంగా 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తీర్మానించారు, అంతేకాకుండా మెదక్, వరంగల్, ఖమ్మం, జహీరాబాద్ ,, నాగర్ కర్నూల్ , అదిలాబాద్ , నల్లగొండ , మహబూబ్నగర్ ప్రతి లోక్ సభ నియోజకవర్గంలో లక్ష నుండి రెండు లక్షల జనాభా కలిగిన పద్మశాలీలను ప్రతి రాజకీయ పార్టీ గుర్తించి సీట్లు కేటాయించాలని ఈ సభ తీర్మానించడం జరిగింది త్వరలో అన్ని జిల్లాలలో రాష్ట్ర కమిటీ పర్యటించాలని, పద్మశాలిల సమస్యలను ప్రభుత్వం దృష్టికి , స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించ నైనది. రాష్ట్ర ప్రభుత్వం టేస్కో ద్వారా అమలవుతున్న నేతన్న భీమా చేనేత మిత్ర ,త్రీఫ్ట్ ఫుండ్, హెల్త్ కార్డు ఒంటి పథకాలకు నిధులు కేటాయించి వాటిని వునరుద్ధరించాలని కోరారు లేని పక్షంలో పోరాటాలకు కూడా సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా తీర్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే , తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ చేనేత మరియు పవర్ లూమ్ కార్మికుల సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి మురళి తాను కలిసి తీసుకెళ్తామని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు మాట్లాడుతూ అంతేగాకుండా పద్మశ్రీ గజం అంజయ్య , చేనేత రాష్ట్ర, జాతీయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం ప్రధాన కార్యదర్శి వనం విశ్వనాథం టి పి ఎస్ ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ కోశాధికారి బొమ్మ రఘురాం నేత, మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు వుట్టా పాండురంగయ్య , టిపిపిఎస్ గౌరవాధ్యక్షులు మెతుకు సత్యం , రాజకీయ విభాగం అధ్యక్షులు చాలా రమేష్ అఖిలభారతయువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటుక రూప, మీడియా విభాగం అధ్యక్షులు బొమ్మ అమరేందర్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్, యువజన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గౌతం , చిన్ని రాకేష్, మరియు కర్నాటి శ్రీనివాస్ , పెద్ద జగదీష్ రాపోలు జ్ఞానేశ్వర్, తడక రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొత్తు ధర్మాన్ని పాటిద్దాం...మిత్ర పక్ష కూటమిని గెలిపిద్దాం

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన నాయకులు, శ్రేణులు పొత్తు ధర్మాన్ని గౌరవిస్తున్నందుకు సంతోషంగా ఉందని జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్కడా పొరపాట్లకు, లోటుపాట్లకు తావివ్వకుండా మూడు పార్టీలూ క్షేత్ర స్థాయి నుంచి ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కూటమి ఏర్పాటు అనేది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయించిందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పొత్తులో భాగంగా మన పార్టీ చేసిన త్యాగాలు రాష్ట్ర సౌభాగ్యం, అభివృద్ధి, ప్రజల సంరక్షణ, శాంతిభద్రతల వునరుద్ధరణ కోసం అని తొలి నుంచీ బలంగా చెబుతూనే ఉన్నామన్నారు. పొత్తు ధర్మాన్ని పాటిద్దాం....మిత్ర పక్ష కూటమిని గెలిపిద్దాం. ఎవరైనా పొత్తు ధర్మానికి భిన్నంగా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, స్వార్థ బుద్ధితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకొనేందుకు వెనుకాడబోమన్నారు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు సెంట్రల్ కమిటీ ఫర్ పార్టీ అఫైర్స్ పరిశీలిస్తూనే ఉంటుందని తెలిపారు.

పవన్ కళ్యాణ్ తో : నేతల భేటీ : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో ఒంగోలు ఎంపీ, టిడిపి నాయకులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి భేటీ అయ్యారు. బుధవారం మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ ని కలిశారు. మాగుంట రాఘవ్, ఒంగోలు నేతలు, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ ఉన్నారు. తిరుపతి లోక్ సభ స్థానం బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ కూడా పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



## రాజమాతకు ప్రధాని మోడీ ఫోన్



**● సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ పావులు ● బీజేపీ అభ్యర్థులతోనూ గెలుపు వ్యూహాలపై చర్చలు ● ఇక దేశ వ్యాప్తంగా అభ్యర్థులందరిని ఎలర్ట్ చేయాలని వ్యూహం ● అవినీతి పరుల చిట్టా ఆధారలతో విప్పాలని సూచనలు**

న్యూఢిల్లీ... సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ పావులు కదువుతోంది. పశ్చిమ బెంగాల్ పై ప్రత్యేక దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ క్రమంలోనే బీజేపీ అభ్యర్థులకు ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడుతున్నారు.

తాజాగా కృష్ణానగర్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అమృతా రాయ్ కు మోదీ ఫోన్ చేశారు. ఆమెతో ముచ్చటించారు. పశ్చిమ బెంగాల్ లో పేదల నుంచి దోచి అక్రమార్కులు కూడబెట్టిన ఆస్తులను దర్యాప్తు సంస్థలు అటాచ్ చేశాయన్నారు. ఈ ఆస్తులను పేదలకే తిరిగి దక్కేలా చేస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ ఓటర్లు మార్పు కోరుకుంటారని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

పశ్చిమ బెంగాల్ లో 42 లోక్ సభ స్థానాలున్నాయి. ఇక్కడ అధికార తృణమూల్ కాంగ్రెస్ కు, బీజేపీకి మధ్య గట్టి పోటీ నెలకొంది. కృష్ణానగర్ స్థానంపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఎందుకంటే టీఎంసీ అభ్యర్థిగా ఇక్కడ సిట్టింగ్ ఎంపీ మహువా మొయిత్రా పోటీలో ఉన్నారు. ఆమెకు దీటుగా బీజేపీ రాజమాత అమృతా రాయ్ ను బరిలోకి దించింది.

కృష్ణానగర్ లో రాజ కుటుంబానికి గట్టి పట్టుంది. అయితే 2009 నుంచి ఇక్కడ టీఎంసీ అభ్యర్థే గెలుస్తున్నారు. 2019లో మహువా మొయిత్రా బీజేపీ అభ్యర్థిపై 60 వేలకుపైగా మెజార్టీతో విజయం సాధించారు. మహువా మొయిత్రాపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఆమె పార్లమెంట్ లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారని విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే గతేడాది మహువా మొయిత్రాను లోక్ సభ నుంచి బహిష్కరించారు. ఈ నేపథ్యంలో కృష్ణానగర్ స్థానాన్ని బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎలాగైనా ఇక్కడ విజయం సాధించాలన్న లక్ష్యంతో రాజమాతను బరిలోకి దించింది.

ప్రధాని మోదీ మంగళవారం కూడా బెంగాల్ కు చెందిన ఓ బీజేపీ అభ్యర్థితో మాట్లాడారు. బశీర్హాట్ లోక్‌సభ స్థానం నుంచి రేఖా పాత్రా పోటీ చేస్తున్నారు. ఈ స్థానంపై కూడా బీజేపీ దృష్టి పెట్టింది. ఎందుకంటే సందేశ్‌ఖాలీ ప్రాంతంలో మహిళలపై అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో టీఎంసీ నేత షాజహాన్ షేక్ అరెస్ట్ అయ్యారు. షాజహాన్ షేక్ పై అరాచకాలకు వ్యతిరేకంగా రేఖా పాత్ర పోరాడారు. అందుకే ఆమె శక్తి స్వరూపంగా పేర్కొంటూ మోదీ ప్రశంసలు కురిపించారు.

సందేశ్ ఖాలీ ప్రాంతం బశీర్హాట్ లోక్ సభ స్థానం పరిధిలో ఉంది. అందుకే ఆమెను బీజేపీ ఇక్కడ నుంచి పోటీకి దించింది.

## మీ ఓటును అమ్ముకుని కష్టాలు తెచ్చుకోవద్దు : డాక్టర్ జి. సమరం

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజాస్వామ్యంల్పజలే యజమానులని, ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులని, కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, సేవ పేరుతో ప్రజలకు యజమానులుగా వ్యవహరిస్తున్నారని డాక్టర్ జి. సమరం వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలు దాసోహమై ఉండాలనే ఝాద్యం పెరుగుతోందని, ప్రజల్లో మార్పు ద్వారా ఇటువంటి నియంతృత్వానికి చెక్ పెట్టాలన్నారు. ఓటు హక్కు తో సమాజాన్ని మార్చాలని, ఓటును అమ్ముకుని కష్టాలు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రజల్లో చైతన్యం తేవాలని, ఓటు విలువ, బలం గురించి చెప్పాలన్నారు. చదువుకున్న వారిలో నిర్లిప్తత వల్ల కొంతమందికి వరంగా మారుతుందని, విద్యావంతులు వివేకంతో ఆలోచన చేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. లేదంటే నిమ్మగడ్డ రమేష్ తరహాలో నియంతృత్వాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని డాక్టర్ సమరం అన్నారు.

సూర్య
కలర్స్
LIFE IS A RAINBOW
features@suryaa.com
సూర్య
విజయవాడ
గురువారం
28 మార్చి 2024




# మండుతున్న ఎండలు

## మార్చి నెలలోనే భానుడు భగభగ

## ముున్ముందు మరిన్ని తిప్పలు తప్పవు

**గత వారం రోజులుగా తెలుగు ప్రజలపై భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లో రోజువారీ ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల వరకు పెరిగాయి. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత తట్టుకోవడం కష్టంగా మారింది. పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు సైతం సాధారణ స్థాయి కంటే ఎక్కువగా నమోదవుతుండడంతో ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు దంచికొడుతున్నాయి. మార్చిలోనే మాడు పగిలే రేంజ్ లో ఎండలతో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని సూర్యుడు మరింత మండనున్నాడని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు చేరుకుంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో కొన్ని జిల్లాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.**



వారం రోజులుగా తెలుగు రాష్ట్రాలలో ఎండలు దంచికొడుతున్నాయి. గత వారం ఏర్పడిన ద్రోణి వల్ల పలు ప్రాంతాల్లో వాతావరణం చల్లబడినా కొన్ని ప్రాంతాల్లో మాత్రం రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమో దవుతున్నాయి రాబోయే ఐదు రోజులు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండనుందని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. పగటి ఉష్ణోగ్రతలు ప్రస్తుతం 42 డిగ్రీలకు చేరువలో ఉం డగా అవి ఈ రోజుల్లో 45 డిగ్రీలకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తు తం రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు 26 డిగ్రీలు నమోదవుతున్నాయని తెలిపింది. రానున్న 5రోజులు ముఖ్యం గా రాయలసీమ జిల్లాల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏప్రిల్ , మే నెల లో ఉష్ణోగ్రత 50డిగ్రీలకు చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు.

వారం రోజులుగా ఉష్ణోగ్రతలు విప రీతంగా పెరిగిపోతుం డడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతలతో రాష్ట్రం నిప్పుల కొ లిమిని తలపిస్తున్నది. ప్రతి ఏటా సుమారుగా మే చివరి వా రంలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు మార్చిలోనే నమోదవుతుం డటంతో మండుటెండలకు జనంనానా అవస్థలు పడుతూ పిట్టల్లా రాలిపోతున్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే రైతులు, కూలీలతో పాటు రోజువారీ పనులు చేసుకొనే వారు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. అత్యవసర పనులుంటే తప్ప బయటకు రావడం లేదు. ఎండ తీవ్రత కారణంగా వివిధ నగరాలు, పట్టణాలలోని ప్రధాన రహదారులు బోసి పోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కొంత వరకు ఎండ వేడి నుండి రక్షణ పొందేందుకు ప్రజలు చెట్ల నీడను ఆశ్రయిస్తుండగా, కాంక్రీట్ జంగల్‌గా మారిన పట్టణాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. విపరీతమైన సూర్యరశ్మి వల్ల శరీరంపై వేడిపొక్కులు, సెగ గడ్డలు, చెమటకాయలు వచ్చి అనేక మంది ప్రజలు అనారోగ్యానికి గురౌవుతున్నారు ఎండదెబ్బకు గురై వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య నిత్యం పెరు గుతున్నది.



### తెలంగాణలో

ఇక తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం కన్నా ఒక డిగ్రీ అధికంగా నమోదవుతుంది అంటూ హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 28, 29, 30వ తేదీల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న 2 నుంచి 3 మూడు రోజులు ఈ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాలా, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కుమ్రంభీం, జగిత్యాల, పెద్దపల్లి, నల్గొండ, నారయణ పేట, ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలకు ఆరెంజె అలర్ట్ జారీ చేసింది. రాగల ఐదు రోజుల్లో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 40 డిగ్రీలకు చేరువయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆదిలాబాద్ జిల్లా సత్నాల, తలమడుగులో అత్యధికంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది.

### ఏపిలో

ఎండలు దంచికొడుతున్న వేళ ఏపి ప్రజలకి హెచ్చరిక. మంగళవారం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే తప్పా ఎవ్వరూ బయటకి రావద్దని స్పష్టీకరణ. వచ్చే 3 రోజులు కూడా ఎండలు తీవ్రంగా ఉంటాయని విశాఖ వాతావరణ శాఖ డైరెక్టర్ సునందచెబుతున్నారు. ఇప్పటికే సాధారణ ఉష్ణోగ్రతల కంటే 2 నుంచి 4డిగ్రీల అధికంగా నమోదవుతున్నాయి. తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఈ క్రమంలో బాలింతలు బాలింతలు, గర్భిణీలు, వృద్ధులు, చిన్న పిల్లలు బయటకు రాకూడదంటూ విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 48డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ప్రయాణాల్లో కూడా తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల శాఖకోరింది. ప్రజలు అప్రమత్తంగా ఉండి వడదెబ్బకి గురికాకుండా అవసరమైన అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని అధికార యంత్రాంగం కోరుతుంది.

### మంచినీటి కష్టాలు

పలు జిల్లాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి మంచినీటి కష్టాలు తీవ్రమవుతున్నాయి. బావులన్నీ ఎండిపోతుండగా బోరు బావుల్లో నీరు అడుగంటిపోతోంది. చెరువులు, కుంటల్లో చుక్కనీరు కనిపించని పరిస్థితి ఏర్పడింది. పశువులకు తాగేందుకు నీళ్ళు దొరకని గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు సైతం కూలర్లు, ఎసిలను ఆశ్రయిస్తున్నారు. ఎండల వేడిమి నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు శీతలపానియాలు, పండ్లరసాలు, కొబ్బరిబోండాలు, మజ్జిగ, ఐస్‌క్రీంలు, పుచ్చకాయల షాపుల ముందు క్యూ కడుతున్నారు. దంచికొడుతున్న ఎండలకు జిల్లాలో రోజుకో ప్రాంతంలో ప్రజలు వడదెబ్బకు గురై మృత్యువాత పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

## వేసవి కాలంలో తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు



**1. హైడ్రేటెడ్ గా ఉండండి :** డీహైడ్రేషన్‌ను నివారించడానికి పుష్కలంగా నీరు మరియు కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు మరియు తాజా పండ్ల రసాలు వంటి ఇతర హైడ్రేటింగ్ ద్రవాలను త్రాగండి. కెఫిన్ మరియు ఆల్కహాలిక్ పానీయాలు శరీరాన్ని నిర్జలీకరణం చేస్తాయి కాబట్టి వాటికి దూరంగా ఉండాలి.

**2. సన్‌స్క్రీన్ వర్తించండి :** మీ చర్మాన్ని సూర్యుడికి బహిర్గతం చేసే ముందు, హానికరమైన %ఖఎ% కిరణాల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి కనీసం 30 %ూాఖీ% ఉన్న సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడం ముఖ్యం. మీరు ఎక్కువ కాలం బయట ఉండబోతున్నట్లయితే ప్రతి రెండు గంటలకు మళ్లీ దరఖాస్తు చేసుకోండి.

**3. సౌకర్యవంతమైన దుస్తులు :** వేసవి కాలంలో చల్లగా మరియు సౌకర్యవంతంగా ఉండటానికి లేత-రంగు, వదులుగా ఉండే మరియు శ్వాసక్రియ దుస్తులను ధరించండి. ముదురు రంగు బట్టలు మానుకోండి ఎందుకంటే అవి వేడిని గ్రహిస్తాయి మరియు మీకు అసౌకర్యంగా అనిపించవచ్చు. సిల్క్, శాటిన్, లెదర్ లేదా బ్రోకేడ్, లేస్, నెట్ ఉన్న బట్టలు ధరించడం వల్ల చర్మంపై చికాకు మరియు దద్దుర్లు వస్తాయి.

**4. పీక్ అవర్స్ సమయంలో ఇంట్లోనే ఉండండి :** రోజులో అత్యంత వేడిగా ఉండే సమయాల్లో (ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య) బయటకు వెళ్లడం మానుకోండి. మీరు బయటకు వెళితే, టోపీ లేదా గొడుగు ధరించడం ద్వారా నేరుగా ఎండ వేడి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి.

**5. స్నానము చేయి :** స్నానం లేదా స్నానం శరీరాన్ని చల్లబరుస్తుంది మరియు వేడి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. వేడి మరియు తేమతో కూడిన వాతావరణంలో, మన శరీరాలు ఎక్కువగా చెమట పడతాయి మరియు రిఫ్రెష్ షవర్ తీసుకోవడం వల్ల చెమటను తొలగించి, మనకు తాజాగా మరియు హాయిగా అనిపించేలా చేస్తుంది. అంతేకాకుండా, అధిక చెమట వల్ల కలిగే చర్మపు చికాకులు మరియు ఇన్ఫెక్షన్‌లను నివారించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

**6. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి :** వేసవి నెలల్లో మీ శరీరం హైడ్రేటెడ్‌గా మరియు ఆరోగ్యంగా ఉండటానికి బ్రోకలీ, టొమాటోలు, పాలకూర, ముల్లంగి, క్యాబేజీ, వాటర్ మెలోన్, స్ట్రాబెర్రీలు, పీచెస్, దోసకాయలు మొదలైన వాటిలో ఎక్కువ నీరు ఉండే పండ్లు మరియు కూరగాయలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోండి. జిడ్డు మరియు కారంగా ఉండే ఆహారాన్ని నివారించండి జీర్ణ సమస్యలు మరియు శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది.

**7. క్రిమి వికర్షకం వాడండి :** వేసవిలో దోమలు, ఇతర కీటకాలు ఎక్కువగా ఉంటాయి. దోమలు మరియు కీటకాల కాటు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి క్రిమి వికర్షకాన్ని ఉపయోగించండి, ఇది చర్మపు చికాకు, అలెర్జీ ప్రతిచర్యలు మరియు దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల వంటి వివిధ ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. డెంగ్యూ, మలేరియా, మరియు జికా.

**8. వ్యాయామం చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి :** పీక్ అవర్స్‌లో ఆరుబయట వ్యాయామం చేయడం మానుకోండి మరియు అవసరమైతే, నీడ ఉన్న ప్రదేశంలో చేయండి. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోండి మరియు శ్వాసక్రియకు అనుకూలమైన దుస్తులను ధరించండి. ఉదయాన్నే లేదా సాయంత్రం ఆలస్యంగా రోజులో చల్లని సమయాల్లో వ్యాయామం చేయడం ముఖ్యం. చెమట ఆవిరైపోవడానికి అనుమతించే తేలికపాటి, శ్వాసక్రియ దుస్తులను ధరించండి.

దెబ్బ మైకము వంటి, వికారం, తలనొప్పి, మరియు అలసట కూడా ముఖ్యం. మీకు నిజంగా ఆరోగ్యం బాగాలేకపోతే వైద్య సహాయం తీసుకోండి. వేసవి జాగ్రత్తలతో, సూర్యరశ్మి మీ శక్తిని తగ్గించకుండా రిఫ్రెష్ ఐస్ క్రీమ్‌లు, సహజ శీతల పానీయాలు మరియు జ్యూసి మామిడి పండ్లలో మునిగిపోండి!



### దేశంలోనూ

భారతదేశ వ్యాప్తంగా కూడా ఎండలు పెరిగాయి. మార్చి నుంచి జూన్ మధ్య వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉందన్న ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో ఈసీ అప్రమత్తం అయ్యింది. మధ్యాహ్నం వేళల్లో భగభగ మండుతున్న ఎండల్ని చూసి ప్రజలు ఇళ్లల్లోంచి బయటికి వచ్చేందుకే భయపడుతున్నారు. ఈ వారంలోనే తెలంగాణలో 40 డిగ్రీల సెల్సియస్ కు పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది సార్వత్రిక ఎన్నికల్లో జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు సీఈసీ లెటర్ రాసింది. పోలింగ్ కేంద్ఆరల వద్ద తాగునీరు, సరైన నీడ, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అలాగే రాబోయే రోజుల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం రాత్రి వేళల్లో కాస్త చలిగానే ఉన్నా.. పగటి పూట మాత్రం ప్రజలు ఉక్కపోతకు గురవుతున్నారు. గతేడాది ఇదే సమయంలో 15-నుంచి 20 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. కానీ ఈ సారి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఎండాకాలం ప్రారంభంలోనే ఇంత ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే.. ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మండిపోయే అవకాశం ఉంది.





## నటరాజన్‌ను పక్కనపెట్టాం

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరుగుతున్న మ్యాచ్లో ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా తెలిపాడు.'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. చూడటానికి పిచ్ మంచి ట్రాక్లా కనిపిస్తోంది. గత మ్యాచ్లో మేం అద్భుతంగా రాణించినా.. మా ప్రణాళికలను సమర్ధవంతంగా అమలు చేయలేకపోయాం. దాంతో ఓటమిపాలయ్యాం. ఇంకా 13 మ్యాచ్లు ఉన్నాయి. మా తప్పిదాలను సరిదిద్దుకొని విజయాలు సాధిస్తాం. సానుకూల ఆలోచనలతో ఈ టోర్నీలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరిస్తాం. జట్టులోని ఆటగాళ్లందరితో ప్రత్యేకంగా గడిపాను. తుది జట్టులో ఒక మార్పు చేశాం. లూక్ స్థానంలో మఫాక జట్టులోకి వచ్చాడు.'అని హార్దిక్ పాండ్యా పేర్కొన్నాడు.టాస్ ఓడినందుకు తమకు ఎలాంటి బాధ లేదని సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. పిచ్ మంచి వికెట్లా కనిపిస్తోందన్నాడు. ఇది చాలా కఠినమైన టోర్నీ అని, సొంత అభిమానుల మద్దతు ఈ మ్యాచ్లో తమ విజయానికి కలిసొస్తుందని చెప్పాడు. జట్టులో రెండు మార్పులు చేశామని చెప్పిన కమిన్స్.. మార్కో జాన్సెన్ స్థానంలో ట్రావిస్ హెడ్ జట్టులోకి వచ్చాడని చెప్పాడు.ఫిట్నెస్ సమస్యలతో నటరాజన్ ఈ మ్యాచ్కు దూరమయ్యాడని, అతని స్థానంలో జయదేవ్ ఉనాద్కట్ ఆడుతున్నాడని తెలిపాడు. తమది అద్భుతమైన జట్టని, ఈ రోజు ఆడే ఆటగాళ్లు విజయం కోసం తమ సాయశక్తులు ధారపోస్తారని చెప్పాడు. కేకేఆర్తో జరిగిన తమ తొలి మ్యాచ్లో సన్రైజర్స్ త్రూఎటిలో విజయాన్ని చేజార్చుకుంది. ఈ మ్యాచ్లో నటరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు.

తుది జట్లు:సన్రైజర్స్ హైదరాబాద్: ట్రావిస్ హెడ్, మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రీచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, షెహ్బాజ్ అహ్మద్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, జయదేవ్ ఉనాద్కత్

ముంబై ఇండియన్స్: ఇషాన్ కిషన్(కీపర్), రోహిత్ శర్మ, నమన్ ధీర్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, టీమ్ డేవిడ్, గెరాల్డ్ కోయిట్జీ, షామ్స్ ములానీ, పియూష్ చావ్లా, జస్ప్రీత్ బుమ్రా, క్వెనా మఫక

# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ



సన్రైజర్స్ హైదరాబాద్ యువ బ్యాటర్ అభిషేక్ శర్మ(23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సలతో 63) విధ్వంసం సృాష్టించాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్తో ఉప్పల్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్లో అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. భారీ సిక్సర్లతో ముంబై బౌలర్లను చెడుగుడు ఆడాడు.

సునామీ ఇన్నింగ్స్తో 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్గా నిలిచాడు. అంతేకాకుండా సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున ఫాస్టెస్ట్ ఫిఫ్టీ నమోదు చేసిన తొలి బ్యాటర్గా చరిత్రకెక్కాడు. ఈ మ్యాచ్లోనే సన్రైజర్స్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ 18 బంతుల్లో హాఫ్ సెంచరీ చేయగా.. అభిషేక్ శర్మ అతన్ని అధిగమించాడు.

ఈ ఇద్దరి కన్నా ముందు సన్రైజర్స్ తరఫున డేవిడ్ వార్నర్.. 20 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఇప్పటి వరకు ఆరెంజ్ ఆర్మీ తరఫున ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీగా ఉండగా.. తాజా మ్యాచ్లో అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ ఈ రికార్డును అధిగమించారు. ఐపీఎల్లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ పేరిటనే ఉండటం విశేషం.ఐపీఎల్ 2022 సీజన్లో అతను కేకేఆర్ తరఫున 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అతని తర్వాత అభిషేక్ శర్మ 16 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించి రిషభ్ పంత్(18), ట్రావిస్ హెడ్(18)లను వెనక్కినెట్టాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున రిషభ్ పంత్ 2018లో 18 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ విధ్వంసంతో సన్రైజర్స్ హైదరాబాద్ పవర్ ప్లేలోనే వికెట్ నష్టానికి 81 పరుగులు చేసింది. అయితే ఐపీఎల్ చరిత్రలోనే సన్రైజర్స్ హైదరాబాద్కు ఇది హయ్యెస్ట్ పవర్ ప్లే స్కోర్ కావడం విశేషం.మయాంక్ అగర్వాల్ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ..

గెరాల్డ్ కోయిట్జీ వేసిన నోబాల్ ద్వారా లభించిన ఫ్రీహిట్ను సిక్సా మలిచి హిట్టింగ్ను మొదలు పెట్టాడు. పియూష్ చావ్లా వేసిన మరుసటి ఓవర్లో మూడు భారీ సిక్సు బాదిన అభిషేక్ శర్మ.. గెరాల్డ్ కోయిట్జీ 8వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టాడు. క్వెనా మఫకా వేసిన 10వ ఓవర్లో అభిషేక్ శర్మ వరుసగా 4, 6, 6 బాది 16 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరుసటి బంతిని కూడా బౌండరీ తరలించిన అతను.. పియూష్ చావ్లా వేసిన 11వ ఓవర్లో భారీ సిక్స్ కొట్టి క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు.

# ట్రావిస్ హెడ్ విధ్వంసం..



ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ట్రావిస్ హెడ్(24 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సలతో 62) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగాడు. 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్.. సన్రైజర్స్ తరఫున అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన రెండో బ్యాటర్గా నిలిచాడు.

ఇదే మ్యాచ్లో సన్రైజర్స్ యువ బ్యాటర్ అభిషేక్ శర్మ 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసి ట్రావిస్ హెడ్ను వెనక్కినెట్టాడు. ఈ ఇద్దరూ సన్రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ రికార్డును అధిగమించాడు. సన్రైజర్స్ తరఫున డేవిడ్ వార్నర్.. 20 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు.

ఓవరాల్గా ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ నమోదు చేసిన నాలుగో బ్యాటర్గా ట్రావిస్ హెడ్ నిలిచాడు. ఐపీఎల్లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ పేరిటనే ఉండటం విశేషం.

ఐపీఎల్ 2022 సీజన్లో అతను కేకేఆర్ తరఫున 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అతని తర్వాత అభిషేక్ శర్మ 16 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించి రిషభ్ పంత్(18), ట్రావిస్ హెడ్(18)లను వెనక్కినెట్టాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున రిషభ్ పంత్ 2018లో 18 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.

అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ విధ్వంసంతో సన్రైజర్స్ హైదరాబాద్ పవర్ ప్లేలోనే వికెట్ నష్టానికి 81 పరుగులు చేసింది. అయితే ఐపీఎల్ చరిత్రలోనే సన్రైజర్స్ హైదరాబాద్కు ఇది హయ్యెస్ట్ పవర్ ప్లే స్కోర్ కావడం విశేషం. అంతేకాకుండా అత్యంత వేగంగా 100 పరుగులు నమోదు చేసిన నాలుగో జట్టుగా కూడా సన్రైజర్స్ హైదరాబాద్ చరిత్రకెక్కింది.మయాంక్ అగర్వాల్తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన ట్రావిస్ హెడ్కు హార్దిక్ పాండ్యా వేసిన రెండో ఓవర్ తొలి బంతికే లైఫ్ లభించింది. అతను ఇచ్చిన క్యాచ్ను టీమ్ డేవిడ్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో చెలరేగిన అతను.. ఆకాశమే హద్దుగా చెలరేగాడు.యువ బౌలర్ క్వెనా మఫకా వేసిన మూడో ఓవర్లో 6, 6, 4, 4 బాదిన హెడ్.. హార్దిక్ వేసిన ఐదో ఓవర్లో వరుసగా మూడు బౌండరీలు బాదాడు. కోయిట్జీ బౌలింగ్లో వరుసగా 4, 4, 6, 6 బాది 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. చివరకు కోయిట్జీ బౌలింగ్లో క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు.

# మిమ్మల్ని కుక్కలు కూడా పట్టించుకోవు.. ఆర్సీబీపై ఫ్యాన్స్ ఫైర్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ఫ్రాంచైజీపై సొంత అభిమానులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విరాట్ కోహ్లీ జట్టు వీడితే ఆర్సీబీ జట్టును కుక్కలు కూడా పట్టించుకోవని హెచ్చరిస్తున్నారు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా పంజాబ్ కింగ్స్తో సోమవారం జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.అయితే ఈ మ్యాచ్కు సంబంధించిన ఓ వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోను చూసిన ఆర్సీబీ అభిమానులు తమ ఆగ్రహాన్ని ఆపుకోలేకపోతున్నారు. సోషల్ మీడియా వేదికగా ఆర్సీబీ మేనేజ్మెంట్పై మండిపడుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

అసలేం జరిగిందంటే..?

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో విరాట్ కోహ్లీ డై హార్డ్ ఫ్యాన్స్ ఒకరు సెక్యూరిటీ కళ్లు గప్పి మైదానంలోకి దూసుకొచ్చాడు. తన అభిమాన క్రికెటర్ విరాట్ కోహ్లీ వద్దకు నేరుగా వెళ్లి అతని కాళ్లు మొక్కడంతో పాటు హగ్ చేసుకునే ప్రయత్నం చేశాడు. విరాట్ కోహ్లీ సానుకూలంగానే స్పందించినా.. అప్రమత్తమైన సెక్యూరిటీ అతన్ని మైదానం బయటకు ఈడ్చుకొచ్చారు.

అంతటితో ఆగకుండా సెక్యూరిటీ సిబ్బంది సదరు అభిమానిని చితకబాదారు. ఆర్సీబీ మేనేజ్మెంట్కు చెందిన ప్రైవేట్ సెక్యూరిటీనే సదరు అభిమానిపై పిడి గుద్దుల గుద్దారు. ఈ వ్యవహారాన్ని ఓ అభిమాని తన మొబైల్లో చిత్రీకరించి సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. దాంతో ఆ వీడియో వైరల్గా మారింది. కొసమెరుపు ఏంటంటే.. ప్రైవేట్ సెక్యూరిటీ సదరు అభిమానిని చితకబాదుతంటే పోలీసులు నిలబడి చూశారు.

ఈ వీడియోను చూసిన క్రికెట్ అభిమానులు.. ఆర్సీబీ మేనేజ్మెంట్పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభిమానులను ట్రీట్ చేసే విధానం ఇదేనా? అని ప్రశ్నిస్తున్నారు. అభిమానులే లేకుంటే ఈ ఐపీఎల్.. ఆటగాళ్లంతా ఎక్కడిదని మండిపడుతున్నారు. మైదానంలోకి వెళ్లి అతను తప్పు చేస్తే చట్ట ప్రకారం అరెస్ట్ చేసి జైలుకు పంపించాలని, అలా కాకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నిస్తున్నారు.

ఈ వీడియోను షేర్ చేసిన ప్రణీత్ అనే ఎక్స్ యూజర్.. ఆర్సీబీకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు.

'ఆర్సీబీ మేనేజ్మెంట్ నుంచి .ఇలాంటి ప్రవర్తనను ఊహించలేదు. ఎవరి మీదా చెయ్యి చేసుకునే హక్కు మీకు లేదు. అలా చేయడం చట్ట విరుద్ధం. రూల్స్ అతిక్రమిస్తే అరెస్ట్ చేసి జైళ్లో పెట్టాలి. లేదంటే భారీ జరిమానా విధించాలి. అంతేగానీ స్టేడియంలోనే అతన్ని చితక బాదుతారా? ఒక్కసారి విరాట్ కోహ్లీ ఆర్సీబీని వీడితే ఈ ఫ్రాంచైజీని ఎవరూ పట్టించుకోరు'అని ఘాటుగా విమర్శలు గుప్పించాడు.



## అప్పుడు కోహ్లీ.. ఇప్పుడు పాండ్యా..

# రోహిత్ మీడియా మేనేజ్‌మెంట్‌కు బలి!

ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ తీసుకున్న కెప్టెన్సీ మార్పు నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర దుమారం రేగుతోంది. టీమ్ భవిష్యత్తును దృాష్టిలో పెట్టుకొని ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పజెప్పింది. అయితే ఈ మార్పును రోహిత్ ఫ్యాన్స్ సహించలేకపోతున్నారు.

ఆ కోపాన్ని హార్దిక్ పాండ్యాపై చూపిస్తున్నారు. హార్దిక్ పాండ్యా టీమిండియా ఆటగాడనే విషయాన్ని మరిచిపోయి దారుణంగా ట్రోల్ చేయడంతో పాటు తమ కామెంట్స్తో ఎగతాళి చేస్తున్నారు. హార్దిక్ ఎక్కడ కనిపించినా.. రోహిత్ అని గట్టిగా అరుస్తూ తీవ్రంగా అవమానిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానే కాకుండా.. మైదానంలో, ఎయిర్పోర్ట్లో ఎక్కడ కనబడితే అక్కడ హార్దిక్ను ట్రోల్ చేస్తున్నారు.

గుజరాత్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో అభిమానులు హద్దులు ధాటి ప్రవర్తించారు. మ్యాచ్ అసాంతం అతన్ని అవమానపరిచారు. అభిమానుల తీరుపై దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా సైతం అసహనం వ్యక్తం చేశాడు. 'హార్దిక్ పాండ్యా 2 ఓవర్లు బౌలింగ్ చేస్తే.. రోహిత్ శర్మ అభిమానులు అతన్ని 15 సార్లు అవమానపరిచారు. ఇది ఏ మాత్రం సరైన చర్య కాదు.'అని ఘాటుగా వ్యాఖ్యానించాడు.

అయితే హార్దిక్ పాండ్యాను ట్రోల్ చేయడం వెనుక రోహిత్ మీడియా మేనేజ్మెంట్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అతనికి సంబంధించిన పీఆర్లే ఈ చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో విరాట్ కోహ్లీని ఇలానే ప్రతీ విషయానికి ట్రోల్ చేసి కెప్టెన్సీ నుంచి తప్పించేలా చేసారని గుర్తు చేస్తున్నారు.

అప్పుడు విరాట్ కోహ్లీకి అండగా అతని అభిమానులు రోహిత్ ఫ్యాన్స్ ట్రోలింగ్కు గట్టి కౌంటరిచ్చేవారని, కానీ హార్దిక్ పాండ్యాకు మద్దతుగా అతని అభిమానులు కూడా మాట్లాడలేకపోతున్నారని కామెంట్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఓ అభిమాని సోషల్ మీడియా వేదికగా రోహిత్ శర్మ అభిమానుల తీరును తప్పుబట్టాడు.



ఐపీఎల్ కంటే ముందు భారత క్రికెట్కు ప్రాధాన్యత ఇవ్వాలని, హార్దిక్ పాండ్యా కూడా భారత్కు చెందిన ఆటగాడేనని, అతన్ని గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. గుజరాత్ టైటాన్స్ తరఫున హార్దిక్ పాండ్యా ఓ టైటిల్ అందించడంతో పాటు మరోసారి ఫైనల్కు తీసుకెళ్లాడని, అతను కూడా సక్సెస్ఫుల్ కెప్టెన్ అని గుర్తు చేశాడు.

అంతేకాకుండా రోహిత్ శర్మ తర్వాత టీమిండియా సారథ్య బాధ్యతలు అందుకునేందుకు హార్దిక్ పాండ్యా సిద్దంగా ఉన్నాడని, ఏ ఆటగాడు కూడా జట్టులో శాశ్వతంగా కొనసాగడనే విషయాన్ని గుర్తించాలని రిక్వెస్ట్ చేశాడు. మాజీ క్రికెటర్లు సైతం అభిమానుల్లా విమర్శలు గుప్పిస్తూ.. రోహిత్‌హార్దిక్ గొడవకు ఆజ్యం పోయవద్దని కోరాడు.

## బాబర్ అజామ్‌పై పాక్ సంచలన నిర్ణయం



మరో రెండు నెలల్లో టీ20 వరల్డ్ కప్ జరనున్న నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయాలు తీసుకోనుంది. గతంలో చేసిన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి పాక్ బోర్డు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో జట్టు కూర్పు, కెప్టెన్సీపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.


కెప్టెన్సీ బాధ్యతలను తిరిగి బాబర్ అజామ్కు అందించాలని ప్లాన్ చేస్తోంది. వన్డే వరల్డ్ కప్-2023లో పాకిస్థాన్ పేలవమైన ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. దీనికి బాధ్యత వహిస్తూ బాబర్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. వన్డే ఫార్మాట్తో పాటు అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీకి గుడ్బై చెప్పాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నెలకొల్పిన తీవ్ర ఒత్తిడితో బాబర్ ఈ కఠిన నిర్ణయాన్ని తీసుకున్నాడు.

అయితే బాబర్ అజామ్ స్థానంలో టెస్టుల్లో షాన్ మసూద్, టీ20 ఫార్మాట్లో షాహిన్ అఫ్రిది జట్టు పగ్గాలు అందుకున్నారు. కానీ వాళ్లు సారథిగా దారుణంగా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో టెస్టుల్లో ఒక్క విజయం కూడా పాక్ సాధించలేకపోయింది. న్యూజిలాండ్ పర్యటనలో టీ20 సిరీస్ను 1-4తో ముగించింది.

దీంతో టీ20 ప్రపంచకప్ గురించి పాక్ బోర్డు ప్రణాళికలు మొదలుపెట్టింది. అఫ్రిదిని తప్పించి వరల్డ్ కప్లో సారథి బాధ్యతలు బాబార్ అజామ్కు తిరిగి అందించాలని ప్లాన్ చేస్తోంది. బాబర్ అజామ్తో పాటు మహ్మద్ రిజ్వాన్ను కూడా కెప్టెన్గా పరిశీలిస్తున్నారు. జట్టు పగ్గాలు తిరిగి అందుకోవడానికి బాబర్ ఇష్టపడకపోతే రిజ్వాన్కు అవకాశం ఇవ్వాలని పాక్ బోర్డు భావిస్తోంది.పాకిస్థాన్ సూపర్ లీగ్లో రిజ్వాన్ ముల్తాన్ సుల్తాన్స్ను ఫైనల్కు చేర్చాడు.

మరోవైపు టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు సంపాదించడానికి ఇమాద్ వసీమ్, మహ్మద్ అమీర్ రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్నారు. అయితే ఇప్పటికే పలుమార్లు బాబర్ కెప్టెన్సీపై అమీర్ విమర్శలు చేశాడు. దీంతో బాబర్ తిరిగి కెప్టెన్ అయితే అమీర్కు జట్టులో చోటు దక్కకపోవొచ్చని పాక్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కాగా, టీ20 వరల్డ్ కప్కు వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తుంది. జూన్ 2న ఈ మెగాటోర్నీ ప్రారంభంకానుంది. జూన్ 5న భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది.

# గేమ్ ఛేంజర్ లిరికల్ సాంగ్



మనసుకు నచ్చిన కథానాయిక కియారా అద్వానీని చూసి హీరో రామ్ చరణ్ పాట పాడితే వినటానికి మనసుకి ఉత్సాహంగా ఉంటుంది. మరి దాన్ని సిల్వర్ స్క్రీన్పై శంకర్ లాంటి స్టార్ డైరెక్టర్ తెరకెక్కిస్తే చూడటానికి రెండు కళ్లు చాలవనేంత గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు. రామ్ చరణ్, కియారా ఆటా పాట, తమన్ సంగీతం, శంకర్ మేకింగ్ స్టైల్లో వావ్ అనేలా తెరకెక్కిన ఈ పాటను చూడాలంటే గేమ్ ఛేంజర్ సినిమా వచ్చే వరకు ఆగాల్సిందేనంటున్నారు నిర్మాతలు దిల్ రాజు, శిరీష్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ చిత్రం గేమ్ ఛేంజర్. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై జీ స్టూడియోస్ అసోసియేషన్లో ఈ సినిమాను దిల్ రాజు, శిరీష్ భారీ బడ్జెట్తో అన్ కాంప్రమైజ్డా నిర్మిస్తున్నారు. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా గేమ్ ఛేంజర్ సినిమా నుంచి జరగండి అనే లిరికల్ సాంగ్ను రిలీజ్ చేశారు. 150 పైన థియేటర్స్లో ఈ పాటను ప్రత్యేకంగా ప్రదర్శించటం విశేషం. మ్యూజిక్ సెన్సేషనల్ ఎస్.ఎస్.తమన్ సంగీత సారథ్యంలోని ఈ పాటను అనంత శ్రీరామ్ రాయగా దలేర్ మెహందీ, సునిధీ చౌహాన్ పాడారు. జరగండి పాట విషయానికి వస్తే.. రామ్ చరణ్, కియార అద్వానీ జంట స్క్రీన్పై చూడ ముచ్చటగా ఉంది. ఇక డైరెక్టర్ శంకర్ మేకింగ్లో తనదైన భారీతనాన్ని చూపించబోతున్నారని పాటలోని కొన్ని సన్నివే శాలను చూస్తుంటేనే అర్థమవు తుంది. పాటే ఈ రేంజ్లో ఉంటే శంకర్.. గేమ్ ఛేంజర్ సినిమాను ఏ రేంజ్లో తెరకెక్కిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.




## శ్రీను వైట్ల క్రేజీ ప్రాజెక్ట్
# గోపీచంద్ 32

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గోపీచంద్32 ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి యొక్క తొలి ప్రొడక్షన్ వెంచర్. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్పై అత్యున్నత స్థాయి ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణా లతో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమా కోసం చిత్రాలయం స్టూడియోస్తో కలిసి పని చేస్తుంది. టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా చేరారు. ఈ సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ రేపు (మార్చి 27న) ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్లో, ప్రధాన తారాగణంతో కొన్ని కీలక సన్నివే శాలను చిత్రీకరించనున్నారు. దీంతో టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుంది. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ - "పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద బ్యానర్తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. విశ్వప్రసాద్గారికి సినిమా చాలా అద్భుతంగా వస్తోంది. 27 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్టైన్మెంట్తో పాటు ఈ సినిమాకి ఒక యూనిక్ పాయింట్ వుంది. ఈ సినిమాతో శ్రీను వైట్ల స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. గోపీచంద్, శ్రీనువైట్ల కాంబోనే సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది" అన్నారు.

## మనసును కదిలించే నజీబ్ జీవిత కథతో తెరకెక్కిన
# ది గోట్ లైఫ్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా ఈ నెల 28న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేట్రికల్ రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ సినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఈ సినిమాకు మూలమైన నజీబ్ గురించి ప్రచార కార్యక్రమాల్లో మూవీ టీమ్ చెబుతున్న విషయాలు ప్రేక్షకుల మనసులను కదలిస్తున్నాయి. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి అరబ్ దేశాలకు వలస వెళ్లాడు నజీబ్ అనే అమాయక యువకుడు. ఎంతోమంది యువకుల్లాగే అతనూ గల్ఫ్ ఉద్యోగాల పేరుతో



మోసపోతాడు. రెండేళ్లు ఏడారిలో ప్రయాణిస్తూ అనేక కష్టాలు పడతాడు. 700 గొర్రెలను కాపాడు కుంటూ అతని ఎడారి ప్రయాణం ఎంతో శ్రమతో సాగుతుంది. నజీబ్ కు ఉన్న ఒకే జత బట్టలతో స్నానం చేసి దుస్తులు మార్చుకునేందుకు కూడా వీలుండదు. తినేందుకు సరైన ఆహారం దొరక్క విపరీతమైన ఎడారి వాతావరణంలో నజీబ్ ఊహాతీతమైన కష్టాలు ఎదుర్కొంటాడు. ఒక దశలో నజీబ్ కు మనిషి మీద మానవత్వం మీద నమ్మకం పోతుంది. తాను కాపాడుకుంటున్న గొర్రెల్లో తానూ ఒక గొర్రెగానే భావించుకుంటాడు. 8 నెలల ప్రెగ్నెంట్ భార్యను వదిలి విదేశీ ఉద్యోగానికి బయలు దేరిన నజీబ్ కు ఇప్పుడు తనకు పుట్టిన బిడ్డ ఎలా ఉందో తెలియదు. వారి జ్ఞాపకాలతో ఊరట చెందుతుంటాడు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రయత్నిస్తాడు. కొన్నేళ్ల తర్వాత చివరకు తన కుటుంబానికి చేరువవుతాడు. నజీబ్ సాగించిన ఈ సాహసోపేత ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తికరంగా నిలుస్తోంది. నజీబ్ జీవితంలోని ఈ భావోద్వేగాలన్నీ ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాలో అత్యంత సహజంగా చిత్రీకరించారు.

## మనం మర్చిపోయిన కుటుంబ విలువల
# ఫ్యామిలీ స్టార్



ఇండియన్ టాప్ సినిమాటోగ్రాఫర్స్ లో ఒకరిగా గుర్తింపు పొందారు కేయూ మోహనన్. డాన్, తలాష్, అందధూన్ వంటి బాలీవుడ్ సూపర్ హిట్స్తో పాటు తెలుగులో మహేశ్ బాబు మహర్షి సినిమాకు సినిమాటోగ్రఫీ అందించారాయన. కేయూ మోహనన్ తెలుగులో వర్క్ చేసిన లేటెస్ట్ మూవీ హీరో విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రానికి పరశురామ్ పెట్ల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. మృాణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ఫ్యామిలీ స్టార్ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబో తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు పనిచేసిన ఎక్స్పీరియన్స్ షేర్ చేశారు సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్. సినిమాటోగ్రఫీ గురించి నేను ఫిలిం స్కూల్ లో నేర్చుకున్నాను. కెమెరా విషయంలో నాదంతా ఫార్మల్ అభ్యాసమే. వరల్డ్ సినిమా చూడటం ద్వారా మరికొన్ని విషయాలు తెలుసుకున్నాను. ఎన్నో ఏళ్లుగా తెలుగు సినిమాలు చూస్తున్నాను. అప్పట్లో కృష్ణ గారి సినిమాలు, పౌరాణిక చిత్రాలు చూసేవాడిని. మనవన్నీ బేసిక్ గా కమర్షియల్, లార్జర్ దేన్ లైఫ్ మూవీస్. అందుకే సినిమాటోగ్రఫీ విషయంలోనూ న్యాచురాలి టీకి కొంత ఎక్కువగానే విజువల్స్ ఉండాలని కోర ుకుంటాం. సినిమాటోగ్రఫీ ఒక స్కిల్ కాబట్టి అందులోనే ఒక ఈస్తటిక్ సెన్స్ ఉంటుంది. విజువల్ సెన్స్ ఉంటుంది. అది ప్రాజెక్ట్ ను బట్టి, సినిమాను బట్టి అప్లై చేస్తూ ఉంటాం. సినిమాలకు కొత్త ఎక్విప్ మెంట్ వాడటం అనేది అవసరం ఉంటేనే చేస్తాను. ఈ కొత్త లెన్స్ వాడాను, ఈ కొత్త కెమెరా తెచ్చాం అని చెప్పుకునేందుకు నేను ఎప్పుడూ ప్రయత్నించలేదు. ఆ సినిమాకు ఎలాంటి విజువల్స్ కావాలో, అందుకు ఏ పరికరాలు అవసరం అవుతాయో అవి మాత్రమే తీసుకోమని చెబుతుంటా.

ఫ్యామిలీ స్టార్ సినిమా అనేది ఒక బ్యూటిఫుల్ మూవీ. ఒక మిడిల్ క్లాస్ మ్యాన్ కథ. అతను ఫ్యామిలీ కోసం ఏం చేశాడు అనేది గుడ్ మెసేజ్ తో ఉంటుంది. కాలనీ సెట్ లో షూటింగ్ చేశాం. కథ, క్యారెక్టర్స్ ఎంత న్యాచురల్ గా ఉన్నాయో దాన్నే రిఫ్లెక్ట్ చేసేలా విజువల్స్ తెరకెక్కించాను. డ్రోన్ షాట్స్ ఉండవు. అవసరం లేని విజువల్ షాట్స్ ఏవీ ఫ్యామిలీ స్టార్ కు తీయలేదు. లైటింగ్ కూడా సహజంగా చేశాం. కానీ సినిమా చూస్తున్నప్పుడు విజువల్స్ ఎంత అందంగా ఉండాలో అంతే బ్యూటిఫుల్ గా కనిపిస్తాయి. ఒక మిడిల్ క్లాస్ ఇల్లు తెరపై చూస్తుంటే..ఇది మన ఇంటిలా ఉంది అనిపిస్తుంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా నేపథ్యాన్ని సింపుల్ సెటప్ లో క్రియేట్ చేశాడు. విజయ్, మృాణాల్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా అనేది ఒక టీమ్ వర్క్ కాబట్టి ఆర్టిస్టులు, ఇతర క్రూ అంతా ఒకరికొకరు సపోర్ట్ చేసుకుంటాం.. మనం నిర్లక్ష్యం చేస్తున్న ఫ్యామిలీ వ్యాల్యూస్ గురించి చెప్పే సినిమా ఫ్యామిలీ స్టార్. ఇండియా మొత్తం న్యూక్లియర్ ఫ్యామిలీస్గా మారిపోయాయి. కుటుంబ సభ్యు లంతా కలిసి ఉండటం అనేది జరగడం లేదు. ఇలాంటి టైమ్ లో మన ఓల్డ్ ఫ్యామిలీ వ్యాల్యూస్ గురించి డిస్కస్ చేసే సినిమా ఇది. ఇండియన్ ఫ్యామిలీ స్టోరీ అనుకోవచ్చు. దానితో పాటు మంచి ప్రేమ కథ కూడా ఉంటుంది. దర్శ కుడు పరశురామ్ స్పష్టమైన ఆలోచ నలతో ఈ సినిమా రూపొందించాడు. కొత్తగా ప్రయత్నిం చాడు. ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా చూపించాడు. నా వర్కింగ్ స్టైల్ తో పరశురామ్ హ్యాపీగా ఫీలయ్యాడు. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుంది.

# ఇన్స్పెక్టర్ రిషి
## ఒక స్పెషల్ వెబ్ సిరీస్ అవుతుంది



నవీన్ చంద్ర లీడ్ రోల్ లో నటిస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ఇన్స్పెక్టర్ రిషి. సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ దయాల్, మాలినీ జీవరత్నం, కుమార్ వేల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హారర్ క్రైమ్ కథతో ఈ వెబ్ సిరీస్ ను రూపొందించారు డైరెక్టర్ నందిని జె.ఎస్. మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్ పై సుఖ్ దేవ్ లాహిరి నిర్మించారు. అమెజాన్ ఒరిజినల్ గా ఇన్స్ పెక్టర్ రిషి ఈ నెల 29వ తేదీ నుంచి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఇవాళ హైదరాబాద్ లో వెబ్ సిరీస్ టీమ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... నటుడు శ్రీ కృష్ణ దయాల్ మాట్లాడుతూ – ఇన్స్ పెక్టర్ రిషి వెబ్ సిరీస్లో నేను సత్య అనే ఫారెస్ట్ రేంజర్ క్యారెక్టర్ లో నటిస్తున్నాను. ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ఇది. మీకు తప్పకుండా నచ్చుతుంది. మరో రెండు రోజుల్లో అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కు వస్తోంది. చూడండి. అన్నారు. డైరెక్టర్ నందిని జేఎస్ మాట్లాడుతూ – తెలుగు ప్రేక్షకులు భాషలకు అతీ తంగా వైవిధ్యమైన కంటెంట్ ను ఆదరిస్తారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ తర్వాత తెలుగు సినిమా వరల్డ్ సినిమా అయ్యింది. సాగరసంగమం నా ఫేవరేట్ తెలుగు మూవీ. ఇన్స్ పెక్టర్ రిషి వెబ్ సిరీస్ ను మొదట మేము తమిళం వరకే చేద్దామని అనుకున్నాం. కానీ మేకింగ్ అయ్యాక మొత్తం ఐదు భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. నాకు చిన్నప్పటి నుంచి హారర్ మూవీస్ చూడటం, హారర్ బుక్స్ చదవడం ఇంట్రెస్ట్. అలా హారర్ సబ్జెక్ట్ రెడీ చేసుకుని ఈ సిరీస్ చేశాను. ఈ సిరీస్ కథలో ఏ కులాన్నీ, మతాన్నీ, ఎవరి విశ్వాసా లను కించపరిచేలా సన్నివేశాలు ఉండవు. నవీన్ చంద్ర, సునైన తెలుగులో చాలా పాపులర్. నవీన్ చంద్ర టైటిల్ రోల్ చేశారు. తెలుగులో మంచి రీచింగ్ ఉంటుందని ఆశిస్తున్నాం. ఈ సిరీస్ ట్రైలర్ రిలీజ్ అయ్యాక హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. గుడ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. సిరీస్ చూడండి, మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. మీ సపోర్ట్కు థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు.

# మోక్టైల్ 2 సాంగ్

కన్నడ బ్లాక్ బస్టర్ నిర్మాత రచయిత దర్శకుడు హీరో డార్లింగ్ కృష్ణ నటించిన లవ్ మోక్టైల్ 2 మూవీ నుంచి ఎవరితో పయనం సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సినిమాకి సంగీత దర్శకుడిగా నకుల్ అభయాన్కర్ మంచి మ్యూజిక్ అందించాడు. ఎవరితో పయనం అంటూ సాగే ఈ పాటకి గురు చరణ్ లిరిక్స్ అందించగా యోగి సురేష్ అద్భుతంగా పాడారు. డార్లింగ్ కృష్ణ గతంలో జాకీ, మధరంగి, రుద్రతాండవ, చార్లీ లవ్ మాక్టైల్ వంటి సినిమాలతో బ్లాక్ బస్టర్స్ అందుకు న్నాడు. ఈ సినిమాలో మిలిన నాగరాజ్, అమృాత అయ్యంగర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాన్కర్ ముఖ్య పాత్రలు పోషి స్తున్నారు. అదేవిధంగా తను నిర్మా తగా, దర్శకుడుగా వ్యవహరిస్తూ హీరోగా నటించిన లవ్ మోక్టైల్, లవ్



మోక్టైల్ 2 చిత్రాలతో కన్నడ లో బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలు గా నిలిచాయి. ఇప్పుడు ఈ సినిమాని తెలుగులో కంచి కామాక్షి కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకం పై ఎం వి ఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తూ మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎం.వి. ఆర్ కృష్ణగారు మాట్లాడుతూ : కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్గా నిలిచిన ఈ సినిమాని వేసవి సెలవుల్లో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. డార్లింగ్ కృష్ణ కన్నడలో బ్లాక్బస్టర్ హీరోగా మంచి సినిమాల్లో నటిం చాడు. అతను దర్శకత్వం వహిస్తూ నటించిన ఈ సినిమా కి సంబంధించిన పాటను నేడు విడుదల చేసాం. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ ప్రమోషన్ ఆక్టివిటీస్తో గ్రాండ్గా మీ ముందుకు వస్తాం. మంచి సినిమాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. ఈ సినిమా కూడా అలాగే కంటెంట్ ఉన్న ఒక మంచి సినిమా. కథలో శివరాజ్ కుమార్ గారి వేద సినిమాకి తెలుగు ప్రేక్షకులు హిట్ చేసి చాలా సపోర్ట్ చేశారు. ఇప్పుడు మళ్ళీ ఇ లవ్ మోక్టైల్ 2 సినిమాతో మీ ముందుకు రాబోతున్నాం.ఈ సినిమాని ఆదరించి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# కలియుగం పట్టణంలో పెద్ద విజయాన్ని
## సాధించాలి..హీరో సుమన్



నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో. కొత్త కాన్సెప్ట్తో రాబోతోన్న ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్లు నిర్మించిన ఈ చిత్రం మార్చి 29న రాబోతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్కు హీరో సుమన్, నిర్మాత ఏ.ఎం.రత్నం వంటి వారు ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ ఈవెంట్లో.. నిర్మాత డా.కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. ★ నేను విద్యా వేత్తగా ఇంజనీరింగ్ కాలేజీలను నిర్వహిస్తున్నాను. పిల్లల్లో ఉన్న ప్యాషన్కు ఓ ప్లాట్ ఫాం కల్పించాలనే ఉద్దేశంతోనే నాని మూవీ వర్క్స్ను స్థాపించాను. నేను ఉన్న, పెరిగిన ఊరుని తెరపై చూపించాలనే కోరిక ఉండేది. రమాకాంత్ రెడ్డి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అయితే బడ్జెట్ మాత్రం ఎక్కువ అవుతుందని డైరెక్టర్ చెప్పారు. అయినా పర్లేదని ముందుకు వచ్చాం. సినిమాలు వద్దు అన్నవాళ్లు కూడా మా టీజర్, ట్రైలర్ చూసి ఆశ్చర్యపోయారు. ఈ మూవీ తరువాత రమాకాంత్కు, అలాంటి కొత్త వాళ్లకి చాలా మంది నిర్మాతలు అవకాశం ఇస్తారు. విశ్వ కార్తికేయ ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తుంటాడు. ఆయుషి పటేల్కు ఇది మొదటి సినిమా. చూడగానే ఈ పాత్రకు సెట్ అవుతుందని చెప్పాను. కలియుగం పట్టణంలో సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. మార్చి 29న మా చిత్రాన్ని థియేటర్లో అందరూ చూడండి అని అన్నారు.

# లీల పరిస్థితేంటి ఇలా మారిపోయింది?



శ్రీలీల టాలీవుడ్ లో ఖాళీ అయిపోయిందా? అందుకేనా కోలీవుడ్ వైపు చూస్తోంది? అంటే అవుననే తెలుస్తోంది. ఇండస్ట్రీకి ఉవ్వెత్తున దూసుకొచ్చిన అమ్మడు నిన్న మొన్నటివరకూ అలాగే సినిమాలు చేసింది. 'పెళ్లి సందడి' తర్వాత వరుస అవకాశాలు అటుపై స్టార్ హీరోలకు ప్రమోట్ అవ్వడం అంతా వేగంగా జరిగిపోయింది. రవితేజ.. రామ్..బాలయ్య..మహేష్ లాంటి స్టార్ హీరోల చిత్రాల్లో తక్కువ సమయంలోనే అవకాశాలు అందుకుంది. దీంతో అమ్మడు నెంబర్ వన్ స్థానానికి అతి చేరువలోనే ఉందన్న టాక్ బలంగా వినిపించింది. కానీ ఇప్పుడా సన్నివేశం ఎక్కడా కనిపించలేదు. ఇంకా చెప్పాలంటే చేతిలో అవకాశాలే లేనట్లు కనిపిస్తుంది. అమ్మడు 'గుంటూరు కారం' తర్వాత పూర్తిగా ఖాళీ అయిపోయింది. కమిట్ అయిన 'ఉస్తాద్ భగంగ్ సింగ్' షూటింగ్ మధ్యలో బ్రేక్ పడింది. ఎన్నికల తర్వాతే ఆ సినిమా షూటింగ్ ప్రారంభయ్యేది. ఆ ఛాన్స్ తప్ప శ్రీలీల ఇంతవరకూ కొత్త సినిమాకి సంతకం చేసింది లేదు. ఇటీవలే తమిళనాడు లో కాలేజ్ ఈవెంట్ లో పాల్గొంది. ఆ ఈవెంట్ లో అమ్మడు కోలీవుడ్ సినిమాలు చేయాలని ఉందన్న మనసు లో కోర్కెను బయట పెట్టింది. దీంతో తెలుగులో అవకాశాలు రాకపోవడంతో పరభాష వైపు చూస్తుంది? అన్న సందేహాలు మొదలయ్యాయి. తెలుగులో ఛాన్సులున్నా..బిజీగా ఉన్నా కోలీవుడ్ వైపు ఇప్పట్లో చూసే అవకాశం ఉండేది కాదు. 'పెళ్లి సందడి' తర్వాత 'ధమాకా'లో ఛాన్స్ రావడానికి కొంత సమయం పట్టింది. ఈ గ్యాప్లో ఖాళీ ఎందుకని రెండు కన్నడ సినిమాలు చేసింది. మళ్లీ ఇప్పుడు టాలీవుడ్లో గ్యాప్ రావడంతో ఈసారి కోలీవుడ్ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-